THE ANDHRA PATRIKA – MADRAS.

రాష్ట్ర సంపాదనకు ఆంధ్రులు సాగించిన మహోద్యమం సమీక్ష —8 వ పేజీ

ఆంధ్రపత్రిక

3/8502

8 పేజీలు వెల 1 అణా. హాఫ్ 0-1-2.

ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన దేశోద్ధారకుడు —2 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 39. సంచిక 350 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారము 26–3–1953

అక్టోబరు 1-వ ఆంధ్రరాష్ట్ర అవతరణ

తాత్కాలిక రాజధానిని నిర్ణయించుకునే బాధ్యత ఆంధ్రశాసనసభ్యులదే

భారతప్రభుత్వనిర్ణయాలపైప్రజాసభలో ప్రధాని పండిట్ నెహ్రూ ప్రకటన

రాష్ట్రస్థాపనానంతరంసరిహద్దునిర్ణయసంఘాలు: బళ్లారిలోని 6 తాలూకాలు మైసూరులో విలీనం

న్యూఢిల్లీ, మార్చి 25: నూతన ఆంధ్రరాష్ట్రం 1953, అక్టోబరు 1-వ తేదీనాడు అవతరిస్తుంది. ప్రధాని పండిత నెహ్రూ నేడుపార్లమెంటు ప్రజాసభలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్రం తాత్కాలిక రాజధానిని గూర్చిన నిర్ణయాన్ని ఆంధ్రులకే కేంద్ర ప్రభుత్వం వదిలివేసింది. మద్రాసు శాసనసభలో వున్న ఆంధ్ర శాసనసభ్యులు ఈ విషయాన్ని గూర్చి ఆలోచించి భారత ప్రభుత్వం వారికి 1953 జులైలోగా ఎరుకపరచవలసి వుంటుంది అని గూడా ప్రధానినెహ్రూ ఈ సందర్భంలో స్పష్టపరిచారు. నవ్యాంధ్ర రాష్ట్రానికి ఎగువశాసనసభ వుండదనికూడా భారతప్రభుత్వం నిర్ణయించింది. వాంచూ నివేదిక ప్రతిని పార్లమెంటు సభ్యులకు నేడు ప్రభుత్వం అందజేసింది.

ఆంధ్రరాష్ట్రప్రభుత్వం తాలూకు కొన్ని కొన్ని కార్యాలయాలను మద్రాసులో వుంచుకునే వీలు మిగిలిన మద్రాసురాష్ట్రం కల్గిస్తుందన్న విశ్వాసాన్ని నెహ్రూ వ్యక్తం చేశారు.

ఆంధ్రరాష్ట్రం శాసనసభ అంటూ ఏర్పడి, అది ఎచ్చట హైకోర్టును పెట్టాలో నిర్ణయించుకొనేదాకా, ప్రస్తుత హైకోర్టే ఆంధ్రహైకోర్టుగా గూడా పనిచేస్తుంది.

ఆంధ్రరాష్ట్రం రాజధాని తాత్కాలికంగానైనా మద్రాసులో వుండేందుకు వీలు లేదని, ఆంధ్రరాష్ట్రంలోనే అది వుండాలని ఆయన చెప్పారు.

ఆంధ్ర రాష్ట్రం సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించేందుకు, మైసూరు, మద్రాసు రాష్ట్రాలతో వుండుతున్న సరిహద్దుల విషయమై అవసరమైన సర్దుబాట్లు చేసేందుకు, రాష్ట్రం ఏర్పడిన అనంతరం కొంతకాలానికి ఒక బౌండరీకమిషనో, బౌండరీ కమిషన్‌లనో నియమించడం జరుగుతుంది.

ఇక రాజధానినిగురించి గాని, మరి దేనే ఇతర విషయాన్ని గూర్చి గాని, ఎటువంటి నిర్ణయం చేసినా, అందుకు ధన సహాయం అవసరమైన పక్షంలో, ఆ సహాయం చేయడం కేంద్రప్రభుత్వం అనుమతి ఆమోదాలు అవసరమని నెహ్రూ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

[illegible]

ప్రకటన పాఠం

నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇది :–

"మద్రాసు నగరాన్ని వదిలిపెట్టి, మద్రాసు రాష్ట్రంలో వున్న తెలుగుప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించి, ఆర్థికం, ఇంకా ఇతరము అయిన వ్యవహారాలను గూర్చి పరిశీలించేందుకు రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వాంచూను [illegible]

[illegible]

భుత్వం, అదినుంచి, ఆంధ్రరాష్ట్ర రాజధాని ఆంధ్రరాష్ట్రంలోనే వుండటం మంచిదని, అట్లా జరిగితే, ఆంధ్రరాష్ట్రం ఏకాంగంగా, స్వతంత్రంగా, నిర్విరోధంగా పనిచేసే వీలు కల్గుతుందని, అది అట్లా జరగడమే మంచిదని ప్రభుత్వం భావిస్తున్నది. అట్లా జరిగినట్లయితే, ఈ కొత్తరాష్ట్రం సమవాయితను పొందడం, అభివృద్ధి చెందడం ఎటువంటి చికాకులు లేకుండా, ఎటువంటి జటిలతలు లేకుండా సాధ్యపడుతుంది. రాజధానిని తాత్కాలికంగానైనా మరోరాష్ట్రంలో పెట్టుకుంటే ఇట్టి చికాకులు, ఇట్టి జటిలతలు తప్పవు. వాటిని ఇప్పుడు తలపెట్టకుండా చేసుకోవచ్చు. అదీ కాక అదినుంచి ఆంధ్రరాష్ట్ర రాజధాని, ఆంధ్రరాష్ట్రంలోనే వుంటే, ఆంధ్రరాష్ట్రానికి, మిగిలిన మద్రాసుకు మధ్య సాన్నిహిత్యం సహకారం మరుదుబాటు అయ్యే వీలుగూడా కల్గుతుంది.

మద్రాసులో వుండకూడదు

"ఈ అన్ని కారణాలను పురస్కరించుకొని, ఆంధ్రరాష్ట్రం రాజధాని [illegible]

[illegible]

తాత్కాలిక రాజధాని : శాసనసభ్యుల బాధ్యత

[illegible]

కేంద్ర ఆర్థికసహాయం ప్రసక్తి

[illegible]

(7–వ పేజీ చూడుము)

నవ్యాంధ్రలో సుస్థిర ప్రభుత్వస్థాపననిమిత్తం ప్రధాన భూమిక నిర్వహించడానికి ప్రకాశంపంతులుగారికి సర్వసంపూర్ణాధికారం

ప్రజాసోషలిస్టు కార్యవర్గతీర్మానం

బొంబాయి, మార్చి 24: నవ్యాంధ్రరాష్ట్రాన్ని రూపొందించే విషయంలో అవసరమనితోచిన చర్యలు తీసుకోవటానికి, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారికి సంపూర్ణాధికారాన్నియిస్తూ, అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం ఈ వేళ ఒక తీర్మానంచేసింది. ఆయా పరిస్థితుల పరిణామాలకు అనుగుణంగా, నిర్మాణాత్మకమైన దృక్పథంతో వ్యవహరించుతూ, పంతులుగారికి యుక్తమనితోచిన యే నిర్ణయాలైనా చేసుకుని ఆ ప్రకారం నవ్యాంధ్రరాష్ట్రాన్ని రూపొందించవలసిందిగా, కార్యవర్గం వారిని అభ్యర్థించారు.

ఆ తీర్మానంలో ఇంకా యీ క్రింది విషయాలు పేర్కొన్నారు :

నూతన రాష్ట్ర అవతరణ [illegible]

"నూతనంగా ఏర్పడనున్న రాష్ట్ర [illegible]

[illegible]

తీర్మానం పూర్తిపాఠం

[illegible]

హైదరాబాదు వ్యవహారాలు

[illegible]

అశోక్ మెహతా వివరణ

[illegible]

(2 వ పేజీ చూడుము)

నేడే (చైత్రశుద్ధద్వాదశి) దేశోద్ధారకకాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి 15 వ వర్ధంతి

ఆంధ్రరాజధానివిషయమై ఎట్టి సిఫార్సూ చేయలేదు

అసెంబ్లీలో ప్రశ్నల పరంపర: ముఖ్య మంత్రి రాజాజీ ప్రకటన

మదరాసు, మార్చి 25: ఆంధ్ర రాష్ట్ర తాత్కాలిక రాజధాని గాని, శాశ్వత రాజధాని గాని ఎక్కడ ఉండాలనే విషయంపై మదరాసు ప్రభుత్వంగాని, ముఖ్యమంత్రి గాని, కేంద్ర ప్రభుత్వానికి ఏవిధమైన సూచనా చేయలేదని నేడు మదరాసు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు శ్రీ టి. నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

[illegible]

(8 వ పేజీ చూడుము)

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ ఏకాదశి
1953 సం॥ మార్చి 26 గురువారం
శు॥ ఏకాదశి ప 8-29 ఆశ్లే రా 8-46
వర్జ్యం ప 8-6 ల 9-54 వ.
శు॥ ద్వాదశి మార్చి 27 శుక్రవారం
శు॥ ద్వాదశి ప 11-10 మఖ రా 11-55
వర్జ్యం ప 12-20 ల 12-9 వ.

ఆంధ్రపత్రిక

ఒరుశేయవి యొవరించిన దరవర
యుప్రియము దవ మనంబున కగు లా
వొరులకు దవిపేయుకునికి పరాయణము
పరమధర్మపథముల కెల్లన్.-(మహాభారతము)

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ ఏకాదశి
గురువారం

సంస్మరణ

దేశోద్ధారకుడు దివికేగి నేటికి పదిహేను సంవత్సరములైనది. ఈ దశాబ్దన్నరలో రాష్ట్ర స్వరూపస్వభావాలలో ఎంతో మార్పు వచ్చినది. ఈ ఏడాదిలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రము ఏర్పడనున్నది. ఇందుకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రధాని మంత్రి నెహ్రూ పార్లమెంట్‌లో నిన్ననే ప్రకటించడంవల్ల ఈ సంవత్సరం పంతులుగారి వర్ధంతి ఉత్సవములకు ఒక ప్రత్యేకత ఏర్పడినది. ఇన్నటికి పధ్నాలుగు సంవత్సరములుగ చైత్ర శుద్ధ ద్వాదశి రోజున రాష్ట్రములోట విశ్వదాతి వర్ధంతి ఉత్సవములు జరుగుచున్నవి. ఈసంవత్సరము ఆంధ్ర రాష్ట్రావతరణ శుభ సమయము సన్నిహితమైనదనే సంతోష ఉత్సాహములతో ఆంధ్ర ప్రజానీకమున్న ఈ సమయమున పంతులుగారు, వారితోబాటు రాష్ట్ర సంపాదనకు కృషిచేసిన దేశభక్తుడు మనమధ్య లేరనే విచారం కొంత వరకు ప్రసంగదీస్తుంది. పొట్టి శ్రీరాములుగారు లేక పోయిరే అనే విచారం అధిక మవుతుంది. అయినా వారిని ఆదర్శంగా పెట్టుకొని మనం మాత్ర రాష్ట్రాభివృద్ధికి కృషి చేయవలసి వుంటుంది.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రము, ఆంధ్రుల సర్వతోముఖ అభివృద్ధే పంతులుగారి జీవితలక్ష్యములు. పంతులుగారు కేవలము రాజకీయచైతన్యము కల్గించుటకే తమ జీవిత కాలమును వినియోగించలేదు. ఆంధ్రులసంస్కృతి ఆంధ్ర ప్రాంత పరిశ్రమలు, సహజ సంపద, ఆంధ్రభాష, వాఙ్మయ అభివృద్ధిని సాధించుటకు, అట్టి అభివృద్ధి సాధనకు అవసరమైన ప్రత్యేక రాష్ట్రమును సాధించుటకు నిరంతరము కృషి చేసిరి. తమ కృషి ఫల ప్రదమగుటకు ఆంధ్రులందరు, వారు రాజకీయముగ ఏ వర్గము నకు ఏ పక్షమునకు చెందినప్పటికిని, ఐకమత్యముతో వ్యవహరించవలెనని పంతులుగారు విశ్వసించారు. ఇటీవల రాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ్ గారు గుంటూరులో చెప్పినట్లు నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్ర నాయకుల సమైక్య ఐకమత్యమును పెంపొందించుటకు కృషి చేసి కృతకృత్యులైరి. రాష్ట్రముంకు, రాష్ట్ర ప్రజలకు సంబంధించిన వ్యవహారమైనా రాజకీయ, పక్ష, వర్గములకు అతీతమైనదని వారు భావించిన ... ఆంధ్రనాయకులందరి ఐకమత్యము ... అతివాదులలో మితవాదులుగను, మితవాదులలో ...

...వుండి భిన్నదృక్పథముల సమన్వయ పరచిరి.

రాష్ట్రం ఏర్పడనున్న ఈ శుభ సమయమున దివంగతులైన ఆంధ్ర నాయకుల సంస్మరించి పంతులుగారు తమ జీవితంలో అనుక్షణం ప్రతిబింబించుచు వచ్చిన సహనము ఆంధ్రాభిమానములను గుర్తుకు తెచ్చుకొని ఐకమత్య సాధనకు వారనుసరించిన విధానములను గుర్తుకు తెచ్చుకొని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సమష్టి కృషి చేయగలమని ప్రమాణం చేసి ముందడుగు వేయుడమే నేడు ఆంధ్రులు నిర్వర్తింప వలసిన పవిత్ర ధర్మం.

ప్రజాసోషలిస్టు కార్యవర్గ నిర్ణయం

ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు పరిస్థితులను బట్టి నిర్ణయాలు చేయుడానికి ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గం శ్రీ ప్రకాశం పంతులు గారికి సర్వాధికారం ఇస్తూ తీర్మానించింది. కాంగ్రెస్-ప్రజా సోషలిస్టు పార్టీలు ప్రభుత్వ స్థాయిలోనూ, ప్రజల స్థాయి లోనూ కలసిపనిచేసే విషయమై బొంబయి సమావేశం ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయమైన ఆలోచనను ప్రస్తుతానికి విరమించేందుకే ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది. అయినాఆంధ్రరాష్ట్రం విషయంలో కాంగ్రెస్‌తో సహకరించి సుస్థిరప్రభుత్వ స్థాపనకు ప్రజా సోషలిస్టుపార్టీ తోడ్పడవలెనని కార్యవర్గం అభిప్రాయపడింది.

గత వారం వెల్లడించినట్లు ఆంధ్రలో ఏ రెండు పక్షాలూ చేరి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేవు. కనుక ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెస్ కృషికార్ లోక్ పార్టీతో చేరి మంత్రివర్గ నిర్మాణానికి తోడ్పడవలసివుంటుంది. ఈ విధంగా ఏర్పడే మంత్రివర్గాన్ని మిశ్రమ మంత్రివర్గం అనడంకంటే రాష్ట్రీయమంత్రివర్గం అనడమే సమంజసం. రాష్ట్రం ఏర్పడినప్పట్నుంచీ హీనపక్షం అయిదు సంవత్సరాలవరకైనా మనము, మననాయకులూ రాజకీయాలకు అతీతంగా వుండి రాష్ట్ర ప్రజానీక క్షేమాభివృద్ధిని సాధించుటకు కృషిచేయవలసివుంటుంది. ఇట్టి సమష్టి కృషికి వీలైనన్ని వర్గాల పార్టీల సహాయ సహకారాలను సంపాదింపవలసి వుంటుంది.

సుస్థిర ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెస్ పార్టీ ఇతరపార్టీల సహకారాన్ని అర్థించవున్న అట్టి ప్రభుత్వ స్థాపనకు ప్రజా సోషలిస్టు పార్టీ పూనుకోవాలని కార్యవర్గం నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల సహకారాన్ని అర్థించకపోవడమనేది లేదు. ఈ విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ఎన్నికైనవెంటనే శ్రీ సంజీవ రెడ్డిగారు స్పష్టంచేశారు. కాని ప్రజాసోషలిస్టు పార్టీకూడా కృషికార్ లోక్ పార్టీ వలె కాంగ్రెస్ పార్టీ సంయోగ నభ్యత్వాన్ని అంగీకరించని పక్షంలో మంత్రి వర్గనిర్మాణం ఎలా జరగాలన్నదే సమస్య అవుతుంది. అయితే ఏ విధమైన ఏర్పాటు చేసుకోవడానికైనా పార్టీ కార్యవర్గం శ్రీ ప్రకాశం పంతులు గారికి సర్వాధికారం ఇచ్చింది గనుక వారు రాష్ట్ర పరిస్థితులన్నింటిన్నీ పూర్తిగా అవగాహన చేసుకొని వున్నారు గనుక ఈ సర్వాధికారం తృప్తికరం గానే వుపయోగించగలరు.

ఆంధ్రుల సర్వతోముఖ అభివృద్ధికి జీవితాంతం కృషిచేసిన దేశోద్ధారకుడు

నాగేశ్వరరాయ వర్ధంతి: చైత్రశుద్ధ ద్వాదశి సంస్మృతి

శ్రీ గణపతిశాస్త్రి

చైత్ర శుద్ధ ద్వాదశి ఆంధ్రజాతి కంతటికి చిరస్మరణీయమైన పుణ్య దివసం. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు అవతరించిన దినా మే. ఆంధ్రరాష్ట్రం ఆవిష్కరించనున్న ఈ సభ సమయంలో-ఆంధ్రోద్యమని ప్రకృతికీ, సారస్వతాభివృద్ధికి అనుకూలముపరిలపించి నిరంతర సాధన సల్పిన ఆ మహామహుని సంస్మరణ నేడు అప్రయత్నంగా మన అందరి హృదయాల్లోను ఒక మెరుపులా స్ఫురిస్తుంది. ఆంధ్రులందరు ఒకసారి అవనత శిరస్కులై ఆ పుణ్య పురుషుని సంస్మరించి రాష్ట్రాభివృద్ధికోసం వారి దివ్యాశీస్సులు ఆకాంక్షించవలసిన ఈ అపూర్వసమయంలోనే ఆంధ్ర రాష్ట్రావతరణకు నాంది ప్రస్తావన జరగడం ఒక విచిత్రమైన దైవ సంఘటనలాగ భాసిస్తున్నది.

భారత స్వాతంత్ర్యావతరణదివసము తమ జన్మదినమను ఒకటే కావడం కేవలం యాదృచ్ఛిక సంఘటన కాదనీ దీనిలో ఒక నిగూఢమైన దివ్య సంకల్పం గర్భితమై ఉన్నదని శ్రీ అరవిందు లొకసారి ప్రకటించిరి.

అలాగే దేశోద్ధారక జయంతి నాడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణ ప్రకటన ... ఆంధ్రుల అగ్రగణ్యులగు పంతులుగారి ప్రకటనమునకు, పంతులుగారికి ఉన్న ...

పూర్వపురుషులు, పుణ్యపురుషులు అయినవారి ఆశీఃప్రభావంవల్ల ఆంధ్రరాష్ట్రము, జాతి, సంస్కృతి, కళలు, తెలుగువారికైనందిన జీవనము విజయప్రదంగా వికసించగలవని ఆశిస్తున్నాము. ఆంధ్రజాతిపురోభివృద్ధికీ, ప్రాతఃస్మరణీయులైన పంతులుగారి విశ్వతోముఖ జీవితాదర్శాలకు అత్యంత సంశ్లిష్టమైన అవినాభావ సంబంధం ఏర్పడినది.

ఆంధ్రపత్రిక ప్రారంభసంకల్పంలోనే వారి మహాదాశయం ప్రఫుల్లమై వికసించింది. తదాదిగా భారత స్వాతంత్ర్యోద్యమానికీ, ఆంధ్రోద్యమానికీ బాసటగా నిలబడి అమరిననుకై ... గణించక ధీరులైవారు నిరంతరంగా తమ ఆశయసిద్ధికి పోరాటం సాగించారు.

అటు భారత రాజకీయ సమరంలో నిరంతరంగా పాల్గొంటున్నా ఆంధ్రజాతి సర్వతోముఖాభివృద్ధి వారి కనుకూలము ఒక పరమలక్ష్యంగా ఉండేది. దినపత్రిక ద్వారా ఆంధ్రులలో చైతన్యానికి దోహదం కల్పిస్తున్నంత మాత్రాన వారికి సంతృప్తి కలగలేదు. భారతి, ఆంధ్ర వారపత్రిక, స్థాపించి తద్వారా క్షీణప్రాయమైయున్న ఆంధ్ర సారస్వతాభివృద్ధికి వారు సల్పిన సేవ అనన్యసామాన్యం. ఆంధ్ర సారస్వత చరిత్రలో చిరస్మరణీయమైనది.

సంస్కృతి, ఆంధ్రుల సర్వతోముఖ విజ్ఞాన సర్వస్వ ప్రచురణలో గాని పరిపూర్ణం కావాలదని, వారు ప్రారంభించి నిర్వహించిన విజ్ఞాన సర్వస్వంవారి మహాలక్ష్యాలకొక పెన్నిధి. విస్మృతప్రాయమైపోయిన ఆంధ్ర గ్రంథాలెన్నో వారి ఆంధ్రవాఙ్మయ సూచిక ప్రకటనవల్ల వెలుగులోకి వచ్చాయి.

ఇంతే గాక ఆంధ్రగ్రంథమాల స్థాపించి అపూర్వములైన ఆంధ్ర గ్రంథాలెన్నో పరిష్కరించినవారివాఙ్మయసేవ ... భవిష్యదాంధ్రరాష్ట్ర పరిపాలకుల కొక ఆదర్శజ్యోతిగా నిలిచిపోయింది.

జైనవదిన వారిపత్రికా రచనలో మునిగి తేలుతూన్న వారి మనస్సెప్పుడూ సాహిత్య సేవలోనే నిమగ్నమై ఉండేది. వారు సంస్కృతాంధ్రాంగ్ల సాహిత్యాలు ... విద్వాంసులు. వారు రచించిన ఆంధ్ర వాఙ్మయచరిత్ర, బసవపురాణాది ప్రాచీన శైవగ్రంథాలకు వారు వ్రాసిన ఉపోద్ఘాతాలు దీనికి తార్కాణాలు.

అన్నింటికన్నా శిరోధార్యమైనది, వారి నిరంతరాధ్యాత్మికదృష్టి. అనేక విధాలుగా ఆంధ్రప్రజా సేవలో నిమగ్నులైనవారికి ఆ ఆధ్యాత్మిక తత్వ ... దీపించింది. ప్రత్యేకంగా భగవద్గీతకు వారు రచించిన వ్యాఖ్యానం వారి ఆధ్యాత్మిక ... తార్కాణము. ఇది కేవలము వారి పాండిత్య ప్రకటనకోసం రచించిన గ్రంథం కాదు. ... భావన్నము, ... ఈ గ్రంథంలో అవగాహన చేసుకొని

కలిగిన మహా దైవ గ్రంథము.

దేశోద్ధారకులు భగవద్గీతా సారార్థం అవగాహన చేసుకొని వీరశైవ సిద్ధాంతాలు వీటితో మేళవించి అటు భగవద్గీతకు ఇటు శైవ వాఙ్మయానికీ చక్కని సమ్మేళనం కలిగించారు. ఈ సమ్మేళనం వారి జీవితంలోనే కాక, వారి రచనలన్నిటిలోను అడుగడుగునా సాక్షాత్కరిస్తూనే ఉంటుంది.

ఇక దేశోద్ధారకుని ఔదార్యం వారి జీవితానికంతటికీ మకుటాయమానంగా ప్రకాశించింది. ఇది ఆంధ్రదేశంలోని ప్రతి సాంస్కృతికసంస్థ, ప్రతిప్రజా హితోద్యమము వేనోళ్ళ చాటుతూనే ఉన్నాయి.

దేశోద్ధారకునిది సర్వతోముఖమైన పరిపూర్ణ జీవితము. వారిజీవితం ఆంధ్రజాతి సంస్కృతి కొక సజీవోదాహరణము. ప్రజా సేవాతత్పరులుగా, నాయకులుగా, పత్రికా రచయితగా, వాఙ్మయోద్ధారకులుగా, సాహిత్యోపాసకులుగా, ధర్మజీవనులుగా, ఆంధ్రజాత్యుద్ధారకులుగా, నిరంతరాధ్యాత్మిక ప్రవక్తలుగా, నిరతకీలకులు దేశోద్ధారకులు సల్పిన సేవ జాతికి చిరకాలస్మరణీయమైనది.

ఆంధ్రులు వారి పవిత్ర జీవిత సంస్కృతితో తమ రాష్ట్ర నిర్వహణలో బద్ధకంకణులు కాగలరనీ, వారి మహాశయాలే ఇకమీదట ఆంధ్రనాయకులకు ఆదర్శజ్యోతులై, జాతి సర్వతోముఖాభివృద్ధికి దారిచూపించగలవనీ ఆశిస్తున్నాము.

"ఒరుశేయవి యొవరించిన
నరవరయప్రియము దనమునంబున కగుదా
నొరులకు నవిసేయకునికి
పరాయణముపరమధర్మపథముల కెల్లన్"

ఈ భారతసూక్తి అత్యంత ప్రియము యిన ధర్మసూక్తము. ఈసూక్తర్యొతి వల్లనే వారిజీవితము జాతికి శిరోధార్యమైనది.

నిత్యము పరహితచింతనను పరమలక్ష్యంగా భావించిన అనుహసీయుని పునీత సంస్కృతి నూతనాంధ్రరాష్ట్ర పతరణ కొక పెండ్లిపందిరి కాగలదనీ, ఆంధ్రజాతి అచల్లని పందిరిసీడలలో నిరంతరాభ్యుదయ పరంపరతో వర్ధిల్ల గలదనీ ఆకాంక్షిస్తున్నాము.

తీరికసమయంలో పార్లమెంట్ సభ్యుల పరిశీలన యాత్రలు

క్రొత్తఢిల్లీ, మార్చి 24: వారాంతాలలోనో, లేదా కనీసం పనుల ఒత్తిడి లేని శని ఆదివారాలలోనో పార్లమెంటు సభ్యులు చుట్టుపక్కలయున్న విశేషస్థలాలకు పరిశీలన పర్యటనలు సాగించే ఏర్పాటు చేయడానికి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీవారు నిశ్చయించారు.

> ఇది ముప్పదిఅయిదు సంవత్సరములనాటి సంఘటన. 'మాంటేగ్-చెమ్స్‌ఫర్డ్' జూటక సంస్కరణలను బ్రిటిషుప్రభుత్వం భారతప్రజలమీదవేసి రుద్దటానికి ప్రయత్నించింది. వాటి యోగ్యతాయోగ్యతలను పరిశీలించటానికి గుంటూరులో 1918 వ సంవత్సరం, ఆగస్టు 17,18 తేదీలలో, కీ. శే. నాగేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతను ఆంధ్ర రాష్ట్రీయ మహాసభ అవసర సమావేశం జరిగింది. 'భవిష్యదాంధ్ర మహాభ్యుదయానికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అత్యవసరమని ఉద్ఘోషించుతూ దేశోద్ధారకుడు ఆనాడు చేసిన మహోపన్యాసాన్ని రాష్ట్రనిర్మాణ ప్రకటన వెలువడిన ఈ సంతోష సమయంలో, దేశోద్ధారకుని వర్ధంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రజల స్మరణకు తిరిగి అందజేస్తున్నాం. వ్యక్తిగత స్వాభిమానములు, స్వాభిలాషలూ కారణంగా భాషారాష్ట్ర నిర్మాణాలకు వ్యతిరేకంగా యీ నాడు ఎవరెన్ని ప్రచారాలు చేసినా, అవి అలాంటివారిచేతే తనాన్నే వెల్లడించుతాయి గాని. వాటివల్ల కలిగే ప్రయోజనం వుండదు యావద్భారతంలో భాషారాష్ట్ర వాదానికి పునాదులువేసిన ఆంధ్రనాయకులు యేనాడో ఘంటా పదిచ్ చాటారు. భాషా ప్రయుక్తరాష్ట్రం యేర్పడితేనే వినా ఆంధ్రప్రజలకు, అభ్యున్నతిలేదని నిశ్చయించి. దానికోసం అహోరాత్రులూ కృషిచేశారు. రాష్ట్రం యేర్పడుతున్న ఈ సంతోషసమయంలో వారు మనమధ్యలేకపోవటం మన దురదృష్టం. రాష్ట్రం వస్తున్నది; ఏ ఆశయసిద్ధికోసం రాష్ట్రం కావాలని వాంఛించారో ఆ ఆశయాన్ని అందుకోవటానికి బద్ధకంకణులమై కృషిచేయటం ఇప్పుడు మన కర్తవ్యం ఇది మనం దేశోద్ధారకునిపట్ల చూపవలసినున్న కృతజ్ఞత. సర్వాంధ్ర ప్రజల ఏకోన్ముఖ ప్రయత్నంవల్లగాని ఈ మహోన్నత దశను అందుకోలేము.

భాషారాష్ట్రం స్వజాతీయాపతరణకు మూలాధారం

దేశోద్ధారకుని వేదవాక్కు-35 సంవత్సరములనాటి ప్రవచనం

లోకమునందు భరతఖండము మహోజ్జ్వలంబైన భూఖండమైనను రాజ్యములస్థితిని ప్రజల స్థితిని బట్టి యోచించినపుడు అనుకూలభోంతవరకున్నది. దేశాక్రమణమును కాలస్థితి ననుసరించి రాష్ట్రములు రాజ్యాంగములు నిర్మితములైనవి గాని ప్రజల యోగక్షేమముల ననుసరించి కాలేదు. అసహజములైన నిర్మాణములకు పుట్టిన యతుకులవలన సహజనిర్మాణము లుకలుగ నేరవు. భారతరాజ్యాంగ దుర్బలత్వమునకి యసహజనిర్మాణమే మూలకారణము. అసహజమలైన మూలకారణములను తొలగించుటకు ప్రయత్నింపనంతవరకును సంస్కరణముల ప్రయోజనము ఫలవంతము కాదు. ఇంతవరకును భారతరాజ్యాంగ తంత్రమునం దేర్పడిన మార్పులు సకల రాజ్యాంగ సిద్ధాంతములకును విరుద్ధముగనున్నవి. ఒక భావను మాటలాడెడిజనుల నేకరాష్ట్రములందు చేర్పబడి ప్రవృద్ధిసాధనములు లేకయున్నారు. ఈయతుకుల బొంతకే మెంతలేసుకమున్న ఘర్షగార్లు త్రోలతుకలనంటించి దివ్యపీతాంబరము నిర్మింపుచుటకై తలపెట్టుట విశ్వామిత్రనిర్మాణము గాని, విధాతనిర్మాణము గాదు. కృత్రిమనిర్మాణము పూర్వమువలెనుండును కృత్రిమ నిర్మాణముగనే యుండగలదు.

దేశభాషలు

సంస్కరణ గ్రంథము బాధ్యతాయుత పాలనమును స్థాపించుటకు వలయు సాధనములు (1) విద్య, (2) నియోజకగణము లేవని నిర్ణయించుచు నొకకిత్తాబ్దియందైననూ సాధనములు సంప్రాప్తము కాగల విధానమును నిర్ణయింపలేదు. ప్రజలు విద్యావంతులై రాజ్య వ్యవహారములందభిరుచి కలిగియుండుటకు ప్రజలు నిత్యకృత్యములందు వాడుకొనెడి మాతృభాష మూలమున విద్యాశిక్షణయును వ్యవహార క్రమమును జరుగవలసి యున్నవి. మున్సిపాలిటీలు, లోకల్ బోర్డులు, యితర సంస్థాపనలు ప్రజాహితార్థమేర్పడినవి. సకల రాజ్యాంగ వ్యవహారములును ప్రజలకు పరిచయము లేని విదేశభాష మూలమున జరుగుచున్నప్పుడు దేశమునందు విశాలమైన నియోజకగణములను నియోజక ప్రదేశములను యే విధమున నేర్పరచగలవో గ్రంథకర్తలు నిర్ణయింపవలయును. నియోజకగణమును నిర్ణయించుట కేర్పడిన పంచాయతీసభ విశాలమైన నియోజకగణము కావలెనని సంకుచితమైన నియోజకగణము నేర్పరచునని మన స్థానిక సంస్థాపనల చరిత్రలు చెప్పక చెప్పుచున్నవి. ముందైనను విశాలమైన నియోజకగణము దేశ్యాలమున బాధ్యతాయుత స్వపరిపాలనమును సాధ్యమును ... అవలంబించుట భారతజాతి సామాజిక ... మూలమై యున్నది. ఆంధ్రమహాసభలయందు

ప్రజలకు గల యభిరుచి యీ సిద్ధాంతమునకు నిదర్శనము.

"హిందూదేశపట నిర్మాణమునకు తాత్కాలికములైన సైనికరాజకీయ పరిపాలనావసరములు కారణములు గాని ప్రజల నైసర్గిక సంబంధాభిప్రాయములు నిమిత్తములు గావు. వంగరాష్ట్ర పునర్నిర్మాణమునందు మాత్రము నిమిత్తములుగ గమనింపబడినవి. భారత వర్తమాన దేశపటమునకీ విషయము పరమ ప్రతిబంధకరము."

దేశపట నిర్మాణము

సంస్కరణ గ్రంథమునందు గల యితర పదునైదోశములవలె నీయుద్దేశమును సంస్కరణ విధానము మృతికరముగ గాలించినది. కర్జను గారు అధికార దురభిమానులైనను అధికార రక్షణమునకు భయములేని వుడు సాహసము నవలంబించిరి. కర్జనుగారు రాష్ట్రీయ స్వపరిపాలనమును స్థాపించుటకు రాష్ట్రములును, భాషాజాతి సాంప్రదాయాచారములను బట్టి నిర్మించుట యుక్తమని సమర్థించిరి. ఈవిషయమై వారి గ్రంథమునందొక యధ్యాయము కలదు. అమెరికా చరిత్రవలనను, ఇతర రాజ్యముల చరిత్రలను కలిగిన యనుభవమును బట్టి భరతఖండ పటమును స్వపరిపాలన సంస్థాపనల వికాసమునకు తగిన విధమున మనము పునర్నిర్మాణము చేయవచ్చును.

బాధ్యతాయుత పాలనభాగనియమ సమయమున నే ప్రదేశ నిర్ణయమును సయితము చేయవలయును. సాహసము గల రాజ్యనీతిజ్ఞులు రాష్ట్రపునర్నిర్మాణమున కుపక్రమించుట ధర్మము.

ఇత్యాది భావములను కర్జనుగారు తెలిపియుండిరి. మన దేశమునందు స్వపరిపాలన సంస్థాపనలు సాధ్యము గుటకు రాజ్యాంగ వ్యవహారములు విద్యావిధానము ఆంగ్లభాషా ముఖమున గాక మాతృభాషాముఖమున వ్యవహరింప వలెనని ఆంధ్ర మహాసభ యుద్యోగిస్తునుంచి పెట్టుచున్న మొరనే కర్జనుగారును పెట్టుచున్నారు. సంస్కరణ గ్రంథ నిర్మాతలు కర్జనుగారి ద్వారాజ్యాంగ జీవచ్ఛవమును మాత్రము గ్రహించి అవిధానమునకు జీవకళలైన (1) బాధ్యతాయుత మంత్రులను (2) భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణమును (3) స్థానిక పాలనసిద్ధాంతమును నిరాకరించిరి.

రాష్ట్ర పునర్నిర్మాణము


భాషలను సాంప్రదాయాచారములను అనుసరించిన రాష్ట్ర నిర్మాణమావశ్యమని యంగీకరించుచు నిర్మాణోపక్రమణము వర్తమాన సమయమునందు దుర్ఘటమైన స్వపరిపాలన విధాననిర్మాణ ప్రయత్నములను దుర్ఘటతరము చేయును అనియు, ఆ స్వాంత నిరాకరణమునకు రాష్ట్రీయాభిమానమును ప్రజాభిమతమును అధికారప్రజాపత్యమును ప్రతి

కాలములుగ నున్నదనియు గ్రంథము తెలుపుచున్నది. ఈయాటంకములందు సారములేదు. వివిధ ప్రాంతములందలి ప్రజలను భాషాప్రయుక్తరాష్ట్ర పునర్నిర్మాణమును గోరుచున్నారు. రాష్ట్రాభిమాన ప్రతిబంధకము స్వార్థపరులకు గాని దేశాభిమానులకు లేదు. బాధ్యతాయుత రాష్ట్రీయ స్వపరిపాలనమును స్థాపింప నునకట్టిన మంత్రిసత్తములు యీతత్కాలప్రాప్తికి సాధ్యమైన మార్గము నవలంబింపకుండుట వివేకము గాదు. సంస్కరణ గ్రంథము భాషాజాతి సాంప్రదాయాచారములనను స్మరించి రాష్ట్రములను నిర్మించుట యవశ్యమనియు నూతన రాష్ట్రీయ సభలయందీ విషయమును ప్రజాభిమతంబుల ననుసరించి నిర్ధారణ చేయవలయును గాని సంస్కరణములకు పూర్వము గాని, సంస్కరణముల వెంట గాని జరుపదనియు నిర్ణయించినది. మాంటేగుగారును, చెమ్స్‌ఫర్డుప్రభువును త్రికరణశుద్ధిగ రాష్ట్రములందైనను స్వపరిపాలనమునకు మూలాధారములను నిర్మింపదలచిన యాంధ్రమహాసభయు, కర్జనుగారును ఇతర రాజనీతిజ్ఞులును నిర్ణయించిన భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ విధానమును సంస్కరణానంతరము గాక సంస్కరణములతో బాటు అవలంబింపవలయును. సంస్కరణ గ్రంథమునందు విన్నపమును సమర్పించిన యాంధ్రుల ప్రశంసయే లేక పోవుటయు చిత్రము, ఒరిస్సాల ప్రశంస యుండుటయు దుర్గ్రాహ్యము గనున్నవి.

ఆంధ్రుల కర్తవ్యము

భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతము క్రమముగ నాయకుల యొక్కయు, ప్రజలయొక్కయు నాదరమును బడయుచున్నది. ఓఢ్రులు, మహారాష్ట్రులు, కర్ణాటకులు, ద్రవిడులు, వంగీయులు సిద్ధాంతము నంగీకరించు చున్నారు. సంస్కరణ గ్రంథము రాష్ట్ర పునర్నిర్మాణావశ్యకత నంగీకరించుచు నిస్సహాయతను తెలుపుచున్నది. స్వదేశ పరిపాలనమునందు ప్రజలు బాధ్యతకలుగ జేసికొనుటకు మాతృభాష యే పరమసాధనమని సకల రాజ్యముల చరిత్రలును ఏకగ్రీవముగ బోధించుచున్నవి. లోకమునందు గల సగము మార్గమును వదిలి, వేరు మార్గమును అవలంబించుట భారత ప్రభుత్వమున గల విశ్వాసము నిదర్శనముగనున్నది. భారతఖండమునందు భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతమును, వ్యాపింపజేసిన కీర్తి యాంధ్రులకు గలిగినది. సిద్ధాంతము కార్యరూపమును దాల్చుటకై మహాప్రయత్నములు జేయుటకు శుభలగ్నము సంప్రాప్తమైనది. జాతీయ మహాసభ ప్రసాదించిన ఆంధ్రరాష్ట్రీయ సభను సర్వస్వతంత్రముగ రాష్ట్రీయ సభను జేయుటకు సమయమాసన్నమైనది. ఆంధ్రమహాజనులు పార్లమెంటునందు సంస్కరణ శాసనము ప్రతిపాదితను గాక పూర్వమే రాష్ట్రీయస్వపరిపాలనమునకును భాషాప్రయుక్త రాష్ట్రములకును గల యవ్యవహిత సంబంధమును ఋజువుచేసి, బాధ్యతాయుత పాలనమునకు మూలాధారములను స్థాపించి స్వరాజ్య జయతీయ తరణమును గాంచెదరు గాక!

రైల్వే విశ్రాంతి గృహాలపై దక్షిణాఫ్రికా కోర్టు తీర్పు



తనప్రభుత్వం పాటించదని మలాన్ ప్రకటన

కేప్‌టౌన్, మార్చి 24: తెల్లవాళ్లను, నల్లవాళ్లను గూర్చి నిన్న దక్షిణ ఆఫ్రికా అప్పీలు కోర్టుఇచ్చిన తీర్పును తాను గాని, తన పార్టీవారు గాని పాటించదలచుకోలేదని డా॥ ఆ॥ ప్రధాన మంత్రి డా॥ మలాన్ నేడు ఒక ప్రకటన చేశాడు.

రైల్వే రూములలో తెల్ల, నల్లవారిని పాటించడం రాజ్యాంగ విరుద్ధం కాబట్టి అది చెల్లదని నిన్న ఈ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే, తెల్లవారితో సమంగా నల్లవారికి సౌకర్యాలు కల్గించే పక్షంలో అట్టి విభేదం తగునని ఈ తీర్పులో ఆకోర్టు పేర్కొన్నది.

జార్జియాను కేసులో దిగువకోర్టు తీర్పును గూర్చి ప్రభుత్వం ప్రధాన న్యాయవాది తెచ్చిన అప్పీలునుగూర్చి తీర్పుఇస్తూ ఈ అప్పీలు కోర్టు ఈ విధంగా చెప్పింది. జార్జి యాను కేప్‌టౌన్లో తెల్లవాళ్ళ నిమిత్తం అయిన రైల్వే వెయిటింగ్ రూములో కదలనన్నందువల్ల ఈ కేసు వచ్చింది, దీన్ని ముందు కేప్‌టౌన్ కోర్టులో ప్రభుత్వం తెచ్చింది. అప్పుడు మేజస్ట్రేటు తెల్లవాళ్లకువున్న సౌకర్యాలు నల్లవాళ్లకు లేవని, అందువల్ల ఇట్టి అసమాన్యాయవ్యవహారంలో ఈ కేసు చెల్లదని తీర్పు ఇచ్చారు. ఆ తీర్పును ఈ అప్పీలు కోర్టువారు కూడా ఆమోదించారు.

ఈ తీర్పునుగూర్చి మలాన్ నేడుఒక ప్రకటన చేసారు. ఈ తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితిని తమ నేషనలిస్టుపక్షము ఎన్నడూ అంగీకరించదని ఆయన ఇందులో స్పష్టంచేసారు. జాతి విభేదం అన్నది ద॥ ఆ॥ లో అనూచానంగా వస్తున్న సంప్రదాయం. నల్లవాళ్లలో ఎవరో అతివాదులు తప్ప తక్కిన అంతా ఈ సంప్రదాయాన్ని ఆమోదించే వున్నారు. అందువల్ల మాపక్షం ఆ సంప్రదాయాన్ని ఎన్నడు వదులుకోదు. అదీ కాక ఎన్నికల్లో నెగ్గితే, ఏ కోర్టుకూడా ఇట్టి విషయాలను తేరి చూడకూడని విధంగా అన్ని లోపాలను సవరిస్తుంది అని ఆయన అన్నారు.

తాత్కాలిక రాజధాని: అసెంబ్లీలో ప్రశ్నలు

(1 వ పేజీ తరువాయి)

మంత్రి కాంగ్రెస్ వర్కింగు కమిటీ కంటెయే సభలో నైనా ఈ విషయం గూర్చి అభిప్రాయం చెప్పారా?

వ: ప్రపంచంలో తెను చేసే పనులంతటికీఆ ప్రశ్న సంబంధించినది.

మరో ప్రశ్నలో శ్రీ కె. గోవిందరావుగారు తెల్లారు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యపట్టణము గానుండాలని ఇండియా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం యేమైనా సూచన చేసిందా యని అడిగారు. ముఖ్య మంత్రి లేదని బదులు చెప్పారు.

మదరాసు ప్రభుత్వం వేరే ఏ వూరునైనా సూచించినదా యని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడిగ్గా ఆ విషయం తాను అసలు చర్చించనే లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

ఏలూరులో మురుగునీటి కాలవల స్కీము

ఏలూరు మునిసిపాలిటీలో మురుగు కాలువస్కీముకు ఈ తర సర్కిలులో 1949 లో ఉద్దేశించిన పనులకు ప్రాధాన్యం యివ్వబడియున్నదని ఆ స్కీము వివరాలు పరిశీలింప బడుతున్నదని సాధ్యమైనంత త్వరలో అది అమలుపరచడం సాధ్యం కావచ్చునని ఆశింప బడుతున్నదని ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ ఏ. బి. శెట్టిగారు శ్రీ జి. సత్యనారాయణ ప్రశ్నకు బదులు చెప్పారు.

'ల్యాండు కాలనైజేషన్' సహకార సంఘాలు

మదరాసు రాష్ట్రంలో లాండు కాలనైజేషను సహకార సంఘాలు స్థాపించేస్కీమును ప్రభుత్వం మానుకోలేదని కడపజిల్లాలో అట్టి రెండు సంఘాలు స్థాపించే విషయం ఆలోచనలో నున్నదని సహకారశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారి ప్రశ్నకు బదులు తెలిపారు.

మొగలుతుర్రు ఫిర్కాలో లెవీ

ఏ జిల్లాలోనూ ప్రత్యేక లెవీ పద్ధతి ప్రవేశ పెట్టబడినదనీ ఆయాజిల్లా కలెక్టర్లు అక్కడి పరిస్థితులను ఆలోచించి తెలిపిన రేట్లు నిర్ణయించబడిందనీ ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు శ్రీ బి. లక్ష్మీనరసరాజుగారి ప్రశ్నకు బదులు చెప్పారు.

మొగలుతుర్రు నరసాపూరు ఫిర్కాలలోని రైతుసంఘాలనుండి లెవీరేటు తగ్గించాలని ఎట్టి విజ్ఞప్తులు గాని అందలేదని కొందరు వ్యక్తులనుండిమాత్రం విజ్ఞప్తి అందినదని మంత్రిగారు ప్రశ్న రెండోభాగానికి సమాధానంగా చెప్పారు. ఆ విజ్ఞప్తుల విషయమై అవసరమైన చర్యతీసుకొనే అధికారము విచక్షణ కలెక్టరుకు యివ్వబడియున్నది గనుక వాటిని కలెక్టరుకు ప్రభుత్వం వారు పంపారనికూడా మంత్రిగారు చెప్పారు.

శ్రీ లక్ష్మీనరసరాజుగారు నరసాపూరు మొగలుతుర్రు ఫిర్కాలలో భూములు సముద్రతీరానవున్న బలహీనపు భూములు కనుక యీ భూములకు లెవీతగ్గింపునకు ... చేస్తారాయని అడిగా సముద్రతీరాన వున్నవనే కారణమున లెవీరేటు ఎందుకు తగ్గించాలో బోధపడడం లేదని ఆహార మంత్రిగారు జవాబు చెప్పారు.

రాతోలు తాలూకాలో భూస్వాములు ధాన్యసేకరణనుండి తప్పించుకోడంవల్ల వసూలు అనవలసినధాన్యం వసూలు కాలేదనీ, కాబట్టి లెవీ యివ్వకుండా తప్పించుకొంటున్న భూస్వాములపై ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకొంటుందని అల్లూరి వెంకట్రామరాజుగారు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ లెవీధాన్యం యివ్వకుండా తప్పించుకోవాలే భూస్వాములపై చర్య తీసుకోబడుతుందని మంత్రిగారు అన్నారు.

శ్రీ బసవారెడ్డి శంకరయ్యగారు ఏ, కే రకమైన బియ్యానికి రకరకమైన ధరలు ఎందుకు నిర్ణయించబడ్డవని అడగ్గా ఏ రకానికి ఆ రకం ధరలు నిర్ణయించబడ్డాయని మంత్రిగారు చెప్పారు.

కొవ్వూరు విద్యుత్ సప్లయి

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు పట్నానికి విద్యుచ్ఛక్తి సప్లయి విస్తరింప చేయాలని ఆ వూరు పంచాయతీ బోర్డు 1952 ఆగష్టు 24 వ తేదిని పంపిన విజ్ఞాపన ప్రభుత్వానికి అందినదనీ, కొవ్వూరు పట్నానికిని పశ్చిమ గోదావరి జిల్లాలో యితర గ్రామాలకును విద్యుచ్ఛక్తి సప్లయి విస్తరింప చేయటానికి ఒక స్కీము ఆలోచనలో నున్నదనీ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యన్. రంగారెడ్డిగారు శ్రీ యం. రాజేశ్వరరావు ప్రశ్నకు బదులుగా చెప్పారు.

ప్రకాశంగారి సర్వాధికారం

(1-వ పేజీ తరువాయి)

అవకాశం దొరికిన చోటనల్లా చొరవ తీసుకుని పని చేయటానికి మాపార్టీ సిద్ధంగావుంది" అన్నారు.

కార్యవర్గం పెప్సూ పరిస్థితులను కూడా చర్చించింది. అక్కడ అల్లాంటి పరిస్థితులు యేర్పడటానికి, కాంగ్రెస్, అకాలీ పార్టీలు రెండూ చేసిన వ్యవహారాలే కారణం అన్నారు మెహతా.

అక్కడ సాగుతున్నది కేవలం రాజకీయ పోటీ. ఆపార్టీలోనుండి ఈ పార్టీలోకి ఈపార్టీలోనుంచి ఆపార్టీలోకీ మనుషుల్ని లాక్కొటానికి ప్రయత్నించటంలో అక్కడివారు యేరకం నీతి నియమాలనూ పాటించటం లేదు అన్నారు.

కాంగ్రెసుపార్టీ పెద్దపార్టీ కావటం చేత బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలదని అనుకున్నారు. అలాంటి అవకాశం కనిపించక యిప్పుడు ప్రెసిడెంటు పరిపాలనను యేర్పాటు చేశారు. నిజానికి ప్రెసిడెంటు పరిపాలనను యెప్పుడో యేర్పాటు చేయవలసింది అన్నారు.

పెప్సూ, హిమాచల ప్రదేశాలను కలుపుకుని పంజాబీ భాషారాష్ట్రాన్ని యేర్పాటుచేసే విషయమై కార్యవర్గం చర్చించింది. ఈవిషయమై పరిశీలన చేసి వచ్చే కార్యవర్గ సమావేశంలో నివేదికను సమర్పించటానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఈ ఉపసంఘానికి ఆచార్య నరేంద్ర దేవ్ అధ్యక్షులు, ఈసంఘంలో త్రిలోక్ సింగ్, సేఠ్ రామునాథ్ మొదలైనవారు సభ్యులు.

కాంగ్రెస్‌తో సహకారం

కాంగ్రెస్‌తో సంయోగ సహకారాలు గురించి విషయమై కార్యవర్గం ఈ ఉదయం ఒక తీర్మానం చేసింది. కాంగ్రెసు అధ్యక్షుడు ఈవిషయాన్ని యధాతథంగా వదలి వేయుటానికి నిశ్చయించడం చేత లోపుగా ఈ విషయాన్ని ప్రస్తుతానికి ఉపేక్షించటానికి నిశ్చయించారు అయితే కాంగ్రెస్ నాయకత్వంనుంచి తిరిగి క్రొత్త సూచన లేమైనా వస్తే చర్చించటానికి సిద్ధంగా వున్నామని అశోక మెహతా అన్నారు.

ఏదేమైనా, స్వరాజ్య జయప్రకాశ్ సంప్రదింపులను పురస్కరించుకుని కార్యవర్గం యిదమిద్ధమని ప్రత్యేక తీర్మానం యింతవరకూ యేమీ చేయలేదు. కార్యవర్గ సమావేశం తిరిగి రేపు ఉదయం ప్రారంభమవుతుంది.

చాందా
ఆదిలాబాద్
బస్తర్
గంజాం
నిజామాబాద్
కరీంనగర్
కోరాపుట్టు
ఉ. విశాఖపట్టణం
మెదక్
వరంగల్
ద. విశాఖ
హైదరాబాద్
ఉ. గోదావరి
ప. గోదావరి
నల్గొండ
కృష్ణా
మహబూబ్ నగర్
గుంటూరు
రాయచూరు
కర్నూలు
బళ్ళారి
నెల్లూరు
బంగాళాఖాతం
కడప
అనంతపురం
చిత్తూరు
తుమ్కూరు
కోలారు
బెంగుళూరు
మద్రాసు
ఉ. ఆర్కాడు
చెంగల్పట్టు

స్వరాష్ట్రసిద్ధికి ఆంధ్రులు సాగించిన మహోద్యమం

ఆదినుంచి ఆంధ్రులచరిత్ర చాలా గొప్పది. ఆంధ్రరాష్ట్రం అవతరించబోతున్న ఈ శుభసమయంలో మన పూర్వచరిత్ర నొకసారి సంస్మరించడ మవసరం. ధర్మరాజు రాజసూయయాగం చేసిన సందర్భంలో కూడా తెలుగు వారికి ఆహ్వానం పంపినట్లు భారతంలో వున్నది. అంతే ఆంధ్రజాతి క్రీస్తుపూర్వం 3102 వ సంవత్సరం నుంచి ప్రత్యేకజాతిగా వర్ధిల్లుతూ వచ్చిందని స్పష్టమవుతున్నది. భారతంలోనే కాదు. ఇంకా అనేక సంస్కృత కావ్యాలలో ఆంధ్రుల ప్రస్తావన వున్నది. అనాటి నాణాలు, శాసనాలు మొదలయినవి ఎన్నో నాటి ఆంధ్రుల పూర్వవైభవం చాటుతున్నవి. ఆంధ్రోద్యమం మహోధృతంగా సాగేవరకు 'ఆంధ్ర' అనే శబ్దానికర్థం తెలుగు అని అనేకమంది ఆంధ్రేతరులకు తెలియదు. అంటే ఒకనాడు సామ్రాజ్యాలు నెలకొల్పి దక్షిణాపథమంతా వైభవంగా పరిపాలించిన ఆంధ్రుల కీర్తి అంతగా కాలగర్భంలో కలిసిపోయిందన్నమాట.

పూర్వ చరిత్ర

భారతచరిత్ర తొలిదశలో ఆంధ్ర సామ్రాజ్యానికి కృష్ణా గోదావరీ నదులు సరిహద్దులుగా వుండేవి. శ్రీకాకుళం అప్పటివారి ముఖ్యపట్టణం. ఆ రోజులలో ఆంధ్రుల ప్రాభవంగురించి మౌర్యచంద్రగుప్తుని కాలంలో మనదేశానికి వచ్చిన గ్రీకు రాయబారి మెగస్తనీసు చక్కగా ప్రశంసించాడు.

అటు తరువాత కొంతకాలానికి ఆంధ్రులు తమ రాజధానిని గుంటూరు జిల్లాలోని ధాన్యకటకానికి మార్చారు. ఆ రోజులలో వారి సామ్రాజ్యం దక్షిణ సముద్రం దాకా వ్యాపించింది. నాటి ఆంధ్రుల శిల్పసామర్థ్యాలను పరిశీలిస్తూ వి. ఏ. స్మిత్ ఈ త్రిలింగ హిందూస్థానపు రాజకీయాలలో ప్రాముఖ్యం ఆంధ్రులకు గొప్పగా [illegible] ఆంధ్రులు ప్రతిష్ఠాన పురంలో తమ రెండవ రాజధాని నెలకొల్పారు.

సామ్రాజ్యం విస్తరించ [illegible] ఆంధ్రులు [illegible] సామ్రాజ్యం కూడా ఆక్రమించుకొన్నారు. [illegible] [illegible]

ఆనాటి ఆంధ్ర చక్రవర్తులు [illegible] [illegible] ఆంధ్ర చక్రవర్తులు [illegible] వర్ధిల్లజేశారు. [illegible]

మన్న నాగార్జున స్థూపంల్లోని విషయం స్పష్టమవుతున్నది. నాగార్జునుడు ఆరోజులలో శాస్త్రాచార్యుడు. ఆయన ఆంధ్రసామ్రాజ్యంలో సన్నిహిత సంబంధాలున్నట్లు అస్థానంమీద కావలసినవి స్పష్టం చేస్తున్నవి. అనేక సంస్కృత కావ్యాలు వ్రాసి భారతీయులకు చిరస్మరణీయులలోని మల్లినాథుడు, విద్యానాథుడు, జగన్నాథ పండిత ప్రకాండులు తెలుగువారే. ఆరోజులలో ఆంధ్రదేశంలో అనేక బౌద్ధ విశ్వవిద్యాలయాలుండేవి. నాటి లో అమరావతిలోని విశ్వవిద్యాలయం గొప్పది. అటు రాయలసీమ జిల్లాలో నయితేనేమి, ఇటు సర్కారు జిల్లాలలో నేమి, ఆంధ్రుల వైభవాన్ని చెప్పే అనేక శాసనాలు ఈనాటికీ వున్నవి. అంతటికీర్తి సాధించిన ఆంధ్ర సామ్రాజ్యం క్రీస్తు తరువాత 400-వ సంవత్సరంలో పతనమయిపోవడంతో ఆంధ్రదేశం అనేకమంది రాజులకు సంక్రమించింది.

ఈ సందర్భంలో గమనించ వలసిన ముఖ్యవిషయం ఒకటి వున్నది. ఆంధ్ర సామ్రాజ్యలక్ష్మి అంతరించగానే దక్కనులోని పశ్చిమ ప్రాంతం రాష్ట్రకూటులకు సంక్రమించింది. ఈ ఉత్తర ప్రాంతం అభీరులకు, దక్షిణ ప్రాంతం పల్లవులకు సంక్రమించినవి. ఆ రోజులలో కంచీపురం లేక కాంచీపట్టణం సంస్కృత విద్యాకేంద్రంగా విరాజిల్లింది. ఈ ప్రాంతాలన్నీ ఒక ప్పుడు ఆంధ్రులవేనన్న విషయమే గమనార్హం.

కృష్ణానదికి ఉత్తరభాగాన వర్ధిల్లిన ఆంధ్రసామ్రాజ్యాలలో వేంగి సామ్రాజ్యం ముఖ్యం.

అప్పటిరోజులు ముఖ్యపట్టణం ఇప్పటి ఏలూరుకు సమీపంలో వుండేది. ఆ తరువాతి ఆంధ్ర రాజవంశాలలో కాకతీయ వంశం కడుగొప్పది. ఇప్పటి నిజాము సంస్థానంలోని హనుమకొండ వారి రాజధాని. వారు క్రమంగా దేశమంతా జయించారు. ఒకదశలో వారి సామ్రాజ్యం నెల్లూరు, కర్నూలు పట్టణాల వరకు వ్యాపించింది. ప్రతాపరుద్రుడు గొప్పవీరుడు. వారిలో గణపతిదేవుడు ఆయన కుమార్తె రుద్రమదేవి ఆంధ్రులకు చిరస్మరణీయులు. ఇక వారి కాలంలోని సాహిత్య ప్రతాపరుద్రీయాన్ని గురించి తెలియనివారుండరు.

విజయనగర సామ్రాజ్యాధిపతులను గూడా ఈ సందర్భంలో మనం సంస్మరించాలి. విద్యారణ్యస్వామి ఆనాటి వారే. విజయనగర సామ్రాజ్యాధిపతుల ఆస్థాన సంస్కృత విద్వాంసులు గొప్ప సంస్కృత పండితులు. ఆయన అనేక గ్రంథాలు వ్రాశారు. వేదాలను సరించి ఆయన వ్రాసిన వ్యాఖ్యానము ఖ్యాతిచెందిన వ్యాఖ్యలు ఈనాటికీ లేవు. ఈ విజయనగర సామ్రాజ్యాధిపతులలో శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యమైనవారు.

తెలుగు భాష

పైన ప్రస్తావించబడిన చారిత్రక విషయాలు ఆంధ్రులొక ప్రత్యేక జాతి అనీ, పూర్వం సామ్రాజ్యాల నేలిన పరాక్రమవంతులనీ స్పష్టం చేస్తున్నవి. ఇక తెలుగుభాష భారతీయ భాషలలో కల్ల తియ్యనిదన్న పేరుప్రఖ్యాతులందినది. తెలుగు పదాలలోనే సహజమైన సంగీత మిమిడి వున్నదనడం అతిశయోక్తి కాదు. పూర్వకవుల సంగతి అటుంచి ఆధునిక తెలుగు సాహిత్యాన్ని గురించి ప్రస్తావించేటప్పుడు కందుకూరి వీరేశలింగం పంతులుగారి చరిత్ర స్మరించక తప్పదు. పంతులుగారు కవిపండితులు, సంఘసంస్కర్త, ఆధునిక గద్యరచనకు ఆయన పితామహుడు.

భాషారాష్ట్రాల అవసరం

ముస్లిం సామ్రాజ్యం యాభావయుద లవుతున్న దశలో మన దేశంలో బ్రిటిషువారి సామ్రాజ్యం నెలకొన్నదన్న సంగతి చరిత్రకారులందరికీ తెలిసినదే. బ్రిటిషువారు దక్షిణాదిన ఏర్పడిన రాష్ట్రాలకొక తలాతోక కనిపించదు. కేవలం పరిపాలనా సౌకర్యం దృష్టిలో పెట్టుకుని వారిలా నాడు రాష్ట్రాలు ఏర్పాటు చేశారు. తత్ఫలితంగా నేడు ఎన్నో సన్నిహిత సంబంధాలున్న ఆంధ్రులు ఎడపెడాగా యీనాడు భారతదేశమంతటా చెల్లాచెదరుగా వున్నారు. ఈనాడు వారిలా వుండడానికి తోడ్పడిన ఇతర కారణాలు లేకపోలేదు గాని, బ్రిటిషువారు ఏర్పరచిన రాష్ట్రాలలో ఆయా భాషలు మాట్లాడే ప్రజల సాంఘిక సంస్కృతికి అభివృద్ధి కుంటుబడిపోయిందనే విషయమే ముఖ్యం.

ఒకే భాష మాట్లాడే ప్రజలందరు ఒకే రాష్ట్రంలో వుండాలి. పరిపాలనా వ్యవహారాలు ప్రజలందరికీ చక్కగా తెలిసే భాషలోనే జరగాలి. అప్పుడే ఆయా ప్రజల సంస్కృతి అభివృద్ధి చెందుతుంది. ఆర్థికాభ్యుదయం సులభసాధ్యం కాగలదు. ఈ విషయమిలా వుండగా ఇంతవరకూ గతించిన కాలంలో జరిగిన రాజకీయ పరిణామాలలో తెలుగు విభజన ముఖ్యమైంది.

తెలుగుభాష మాట్లాడే ప్రజలందరూ ఒకరాష్ట్రంగా ఏర్పాటు కావాలని ఎన్నో ఏండ్లనుంచి ఆంధ్రులు కోరుతున్నారు. [illegible] ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆంధ్రులలో అంకిత భావంతో ఉద్యమం సాగించారు. [illegible] ప్రత్యేక రాష్ట్రవాంఛ ప్రజ్వరిల్లింది.

రాష్ట్రోద్యమం

తెలుగుదేశం వైశాల్యం సుమారు 71 వేల చదరపుమైళ్ళనీ, ఆదాయం 11 కోట్ల రూపాయలనీ అంచనా వేయబడుతున్నది. నానాటికి దిగజారిపోతున్న సాంఘిక ఆర్థిక పరిస్థితులు బాగుపడాలంటే మద్రాసు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలన్నింటినీ ఒక రాష్ట్రంగా ఏర్పాటుచేయాలని 1910 లో గుంటూరు యువజన సారస్వత సంఘంవారు సూచించారు. ఒకవిధంగా అదే ఆంధ్రరాష్ట్రోద్యమానికి ప్రారంభం అని చెప్పవచ్చు. 1913 లో ఆంధ్రమహాసభ ఏర్పాటయింది. ఈ ఆంధ్రమహాసభకు అనుబంధంగా అనేక సంఘాలు బయలుదేరినవి. అఖిల భారత కాంగ్రెసు 1916 లో కలకత్తా సమావేశంలో భాషాధార రాష్ట్రాలను సూత్రప్రాయంగా అంగీకరించింది. తత్ఫలితంగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం కూడా ఏర్పడింది. అంతలో మాంటేగ్ ఛేమ్సుఫర్డు కమిటీవారు ఇండియాకు వచ్చారు. రాజ్యాంగంలో అనుసరించదగు సంస్కరణలను బ్రిటిషు పార్లమెంటుకు సూచించడమే వారి సంకల్పం. ఆసందర్భంలో ఆంధ్రమహాసభ వారు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలంటూ ఒకనివేదికను సమర్పించారు. 1918 లో గవర్నమెంటు ఆఫ్ ఇండియా చట్టం గురించి లండన్‌లో జరిగిన రౌండు టేబుల్ కాన్ఫరెన్సుకు ఆంధ్రమహాసభ తరఫున రాయబారం వెళ్ళింది. ఆసందర్భంలోనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని అనివార్యంగా మన కేంద్రశాసన సభ ఒక తీర్మానం చేసింది. అయినా 1919 లో అమలులోనికివచ్చిన గవర్నమెంటు ఆఫ్ ఇండియా చట్టంవల్ల ఆంధ్రరాష్ట్రం రాలేదు. కేంద్రశాసనసభ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆమోదిస్తూ 1926 లో మళ్లీ తీర్మానం చేసింది. 1927-28 లో భారతరాజ్యాంగం సవరించడానికి జరిగిన ప్రయత్నాల సందర్భంలో ఆంధ్రరాష్ట్రం విషయంలో కూడా అవిరళ కృషి జరిగింది. సైమన్ కమిషన్ వారు ఇండియాకు వచ్చినప్పుడు వారికి ఒకనివేదిక సమర్పించబడింది. 1927 లో మద్రాసు శాసనసభ కూడా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలంటూ తీర్మానాలు చేసినది. పండిత మోతీలాల్ నెహ్రూగారు తయారుచేసిన నివేదిక కూడా ఆంధ్రరాష్ట్రాన్ని ఆమోదించింది. 1935 లో ఒరిస్సారాష్ట్రం ఏర్పాటు చేయబడినప్పుడు గంజాం కోరాపుట్టు జిల్లాలు ఆ రాష్ట్రంలో కలిపి వేయబడినవి. ఈ విధంగా రాష్ట్రోద్యమం సాగుతూ వచ్చి నా ఇండియా రాజ్యాంగంలో 1940 లో కూడా ఆంధ్రరాష్ట్రం చేర్చబడలేదు. తత్ఫలితంగా రాజ్యాంగ సభలో చర్చలు జరిగినవి. నాటి పర్యవసానంగా 1947 నవంబరులో ఎస్. కె. థార్ నాయకత్వాన కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేసే విషయం గురించి పరిశీలనకు ఒక సంఘం నియమించారు. ఆ తరువాత 1948 డిసెంబరులో జరిగిన అఖిలభారత కాంగ్రెసులో శ్రీ జవహర్లాల్, వల్లభాయిపటేల్, పట్టాభిగారలు సభ్యులుగాగల ఒక ఉపసంఘం భాషాధారిక రాష్ట్రాల పరిశీలనకు నియమించబడింది. 1949 ఏప్రిలులో తమ నివేదిక సమర్పించారు.

ఈవిధంగా 1951 ఆగస్టువరకు ఆంధ్రరాష్ట్రం ఏర్పడనందువల్ల స్వామి సీతారాం గుంటూరులో ఆగస్టు 15 వ తేదీ ఆమరణ ప్రాయోపవేశం ప్రారంభించటంతో ఆంధ్రోద్యమం మళ్లీ విజృంభించింది. ఆంధ్రరాష్ట్రం విషయంలో రాష్ట్రపతి రాజేన్‌బాబు, ప్రధాని నెహ్రూగారలు సుముఖంగా వున్నారని ఆచార్య వినోబాభావే చెప్పినందున 1951 సెప్టెంబరు 20 న స్వామి సీతారాం ప్రాయోపవేశం విరమించారు. అయినా రాష్ట్రం ఏర్పడలేదు. మళ్లీ స్వామి సీతారాం 1952 జూన్ నెలలో భీమవరంలో ప్రాయోపవేశం చేసినా లాభం లేకపోయింది.

రాష్ట్రోద్యమం ఈదశలో వుండగా సత్యాగ్రహ రాష్ట్రసిద్ధికి అక్టోబరు 19 న శ్రీపొట్టి శ్రీరాములు గారు ప్రాయోపవేశం ప్రారంభించారు. ఈవిషయం గురించి పార్లమెంటు సభ్యులు ప్రధాని నెహ్రూగారునడిగిన ప్రశ్నల ఫలితంగా భారత ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రమేర్పరచడానికి కావలసిన చర్యలన్నీ తీసుకుంటున్నదని ప్రధాని నెహ్రూగారు 1952 డిసెంబరు 9 తేదీ పార్లమెంటులో ప్రకటించారు. అయినా శ్రీరాములుగారు ప్రాయోపవేశం విరమించలేదు. తత్ఫలితంగా 1952 డిసెంబరు 15 వ తేదీన ప్రాణత్యాగం చేయునారు. అంటే 58 రోజులు ప్రాయోపవేశం చేసి శ్రీరాములుగారు ఆంధ్రరాష్ట్రానికై తన ప్రాణాలను పణంగా చెల్లించారన్నమాట. తత్ఫలితంగా ఆంధ్ర రాష్ట్రమంతటా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులు ప్రధాని నెహ్రూగారునడిగిన ప్రశ్నలకు సమాధానంగా మద్రాసు ప్రాయంగా ఆంధ్రరాష్ట్రమేర్పరచాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించిందనీ, ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన ఆర్థికాది వ్యవహారాల పరిశీలనకు త్వరలో ఒక న్యాయమూర్తిని నియమించగలమనీ ప్రధాని నెహ్రూగారు డిసెంబరు 19 వ తేదీన పార్లమెంటులో ప్రకటించారు.

ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన ఆర్థికాది వ్యవహారాల పరిశీలనకై నియమించబడిన రాజస్థాన్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాంఛూ జనవరి 7 న మద్రాసు వచ్చారు. ఆంధ్రలోని వివిధ పట్టణాలను సందర్శించి ఆంధ్రులు, ఆంధ్రేతరులు సమర్పించిన విజ్ఞాపనలను పరిశీలించి 1953 ఫిబ్రవరి 7 వ తేదీన ఇండియా ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించారు.

ఆ తరువాత మార్చి 16 వ తేదీన తెలుగు ఉగాదినాడు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ కైలాసనాథ్‌కట్జూ ఇండియా పార్లమెంటులో 1953 అక్టోబరు మొదటివారానికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతుందని ప్రకటించారు.

కేసరి హైస్కూలు-షైలాపూరు

కేసరి హైస్కూలు - షైలాపూరు వార్షిక వ్యాయామక్రీడలు బహుమతుల ప్రదానం రేపు 28 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు జరుగుతుంది. మిసెస్ ఓ. సి. శ్రీనివాసన్ గారు పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డిప్యూటీ డైరెక్టరు అధ్యక్షత వహిస్తారు.

ఐసెన్‌హోవర్‌తో విజయలక్ష్మి గోష్ఠి

వాషింగ్టన్, మార్చి 24: శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నేడు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ను కలుసుకొని 20 నిమిషాలసేపు మాట్లాడారు.

రమణ పూజ

మద్రాసు, మార్చి 24: మార్చి 26 గురువారం సా. 5-30 గం. లకు 'రమణ', 24-ఎ. క్రిసెంట్ పార్కు రోడ్, గాంధీనగర్, అడయారులందు 'రమణపూజ' జరుగును.

రాష్ట్ర సంపాదనకు ఆత్మార్పణం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు

ప్రత్యేకాంధ్రరాష్ట్ర సిద్ధికై క్రిందటి అక్టోబరు 19 నుంచి కఠోర నిరాహారదీక్ష 58 రోజులు సాగించి డిసెంబరు 15 వ తేదీ రాత్రి ఇహలోక జీవితం చాలించిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి స్వస్థానం నెల్లూరుజిల్లాలోని జవ్వలదిన్నె గ్రామం. అయితే ఈ నిరాడంబర గాంధీయుని జననం మాత్రం మద్రాసు 1901 వ సంవత్సరంలో అణ్ణాపిళ్లె వీధిలోని 153 వ నంబరు గృహంలో ఆయన జన్మించారు. 1920 వరకు మద్రాసులోనే వుండి శానిటరీ ఇంజనీరింగులో వుత్తీర్ణులైనారు. ఆయన సోదరుడు శ్రీ పొట్టి రంగయ్యగుప్త గారు ప్రస్తుతం రాజమండ్రిలో డాక్టరుగా ప్రాక్టీసు చేస్తున్నారు.

శానిటరీ ఇంజనీరింగులో డిప్లమా పొందిన తరువాత జి. ఐ. పి. రైల్వేలో నెలకు 250 రూపాయల వేతనం మీద ఇంజనీరుగా నాలుగుసంవత్సరాలు పనిచేశారు. 1927లో జీవంలో అసహాయోద్యమం తీవ్రరూపందాల్చింది.

[illegible]

పొట్టి శ్రీరాములుగారి నిరుపమాన త్యాగం రాష్ట్ర సత్వర నిర్మాణానికి ఎంతగానో దోహదం చేసిందనే విషయంలో రెండు అభిప్రాయాలు లేవు. ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ వాంచూ నివేదికపై కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడించి రాష్ట్ర స్థాపనకు ప్రారంభోత్సవం జరిపిన ఈ శుభ ముహూర్తంలో శ్రీరాములు గారిని సంస్మరించడం ప్రతి ఆంధ్రుని కనీస ధర్మం. శ్రీరాములుగారు మరణించిన రోజున ఆంధ్రపత్రిక ప్రచురించిన విశేష సంచికలోని "శ్రీరాములు జీవిత గాథ"ను తిరిగి నేడు ఇక్కడ ప్రచురిస్తున్నాం. ఈ వ్యాసంలో ప్రకటించబడిన చిత్రం శ్రీరాములు గారు మద్రాసులో చదువులో వుండినప్పటిది.

[illegible]

రాజధానిని కూడా వారే నిర్ణయించడం ఉచితం. అటువంటి కేంద్రప్రభుత్వ ఈవిధంగానే చేయదలచింది. అందుకు కేంద్రప్రభుత్వాన్ని అభినందించాలి. కేంద్రప్రభుత్వం బాధ్యతను మన మీదనే వుంచినందున మనం అన్నీ ఆలోచించి అందరికీ అనుకూలంగా వుంటే నిర్ణయాన్ని చేయాలి.

న్యాయమూర్తి వాంచూగారు శాశ్వత ఆంధ్రరాజధానీ నగర నిర్మాణానికి గుంటూరు, విజయవాడ మధ్య నున్న కృష్ణానదీ తీరం అనుకూల ప్రాంతమని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనను కృషికార్ లోక్ పార్టీ నాయకుడు ఆచార్య రంగాగారు అంగీకరించారు. ఇప్పట్నుంచే అక్కడ రాజధాని నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రంగాగారు సూచించారు. ఇక ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీవారు మొదట్నుంచీ విజయవాడ రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలని ఆందోళన చేస్తూ వచ్చారు. ఈ పరిస్థితులలో తాత్కాలిక రాజధానినివిశాఖపట్నంలో గాని నెల్లూరులో గాని ఏర్పాటు చేయడం ప్రజాభిమతానికి విరుద్ధమని చెప్పక తప్పదు.

తాత్కాలిక రాజధానిని ఏర్పాటు చేసుకోవడం అంత సులభమైన పని గాదు. ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలను సంపాదించడం ఎంతముఖ్యమో ఉద్యోగులకు ఇండ్లు సంపాదించడం కూడా అంత ముఖ్యమే. ఏ ఒక పట్టణంలోనూ కార్యాలయాల సిబ్బందికి కావలసిన గృహవసతులు వుండకపోవచ్చు. కనుక కార్యాలయాలను రెండు మూడు పట్నాల్లో ఏర్పాటుచేసుకోవలసి వుంటుంది. ఇది ప్రభుత్వ కేంద్రస్థానానికి దగ్గరగా వుండటం అవసరం. ఈ దృష్టితోనే తాత్కాలిక రాజధానిని నిర్ణయించుకోవలసి వుంటుంది. విజయవాడలో శాసనసభ, గవర్నరు, మంత్రుల

[illegible]

ఆంధ్రరాష్ట్రస్థాపనకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

శ్రీ వాంచూ విచారణాంశాల వివరిస్తూ హోంశాఖ జనవరి 5 న చేసిన ప్రకటన పాఠం

"ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలన్న భారతప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరపటంలో ఎదుర్కొనవలసి వున్న ఆర్థికాదిక సమస్యలను, ముఖ్యంగా ...

... లలో పర్యటన కూడా జరపవచ్చు. శ్రీ వాంచూగారు ప్రభుత్వానికి తమ నివేదికను 1953 జనవరి 31 వ తేదీ లోగా సమర్పిస్తారు.

డిసెంబరు 19 ప్రకటన

[illegible]

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ వ్యవహారాలను విచారించి నివేదికను తయారు చేసిన న్యాయమూర్తి శ్రీ వాంచూ.

[illegible]

తాత్కాలికరాజధానినిర్ణయంలో ఆంధ్రనాయకులు గమనించవలసిన ముఖ్య విషయాలు

... ఏర్పాటు చేసుకోకలిగితే మద్రాసు పోయినందువల్ల ప్రాప్తించే నష్టాన్ని మనం భర్తీ చేసుకోగలం. రాజధానికి ఖర్చు చేసే ప్రతి రూపాయినీ శాశ్వత రాజధాని నిర్మాణానికి వినియోగించుకోవాలి. ఆ దృష్టితోనే మనం తాత్కాలిక ఏర్పాట్లను చేసుకోవాలి.

కృష్ణా తీరంలో విజయవాడ సమీప ప్రాంతం అన్నివిధాలా ఉత్తమమైనట్టిది

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూనుకున్నది. న్యాయమూర్తి వాంచూను ఆంధ్ర రాష్ట్ర నిర్మాణదృష్ట్యా ఆర్థిక పరిస్థితులను పరిశీలించి నివేదిక సమర్పించమని నియమించింది. రాజధాని నగర విషయమై ప్రత్యేకంగా సూచించవలసిన అగత్యం వాంచూకు లేకపోయినా, ఆర్థిక పరిస్థితుల పరిశీలనలో ...

అలా మీలుకానిపక్షంలో విశాఖపట్టణం తాత్కాలిక రాజధాని నగరంగా నిర్ణయించవచ్చనీ పేర్కొన్నారనీ ...

ఈ వార్త పొక్కగానే తమిళనాడులో గందరగోళం, గాలిదుమారం చెలరేగింది. తమిళనాడు నాయకులు, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారితో సహా మద్రాసు తమిళు ...

... లిక రాజధాని మద్రాసులోనే ఉండాలని పోరటం జరిగింది. మద్రాసు కానిపక్షంలో విశాఖపట్టణం తగినదన్నట్లు వాంచూ సూచించిన సూచన నిజమే అయిన పక్షంలో, విశాఖపట్టణం ఒక మూలనున్నదనీ, దాని నిర్ణయానికి అటు రాయలసీమవారు అసలే ఆమోదించరనీ ఆయన భావించి ఉండవచ్చు. ఆ పరిస్థితిలో మద్రాసునే తాత్కా...

[illegible]

యించుకోవాలి" అని స్పష్టీకరించారు. ...

ఇక, రాజధాని నగర సమస్యయే ఆంధ్రరాష్ట్ర అవతరణకు అడ్డుగా నిలచింది. ఈ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు "మనం ముందు మన రాజధాని ఏదో తేల్చుకోవాలి. కమ్యూనిస్టులు అనంతపురం కాదైనా, శ్రీ కౌసలరంగాదైనా విజయవాడే రాజధాని అని ఒక్కమాటపై ఉన్నారు. రాయలసీమవారు విజయవాడ కావాలనడం న్యాయమే, అది రాయలసీమ ప్రజాభిప్రాయానికి ప్రతికూలమే. అయినా వారు ఒక్కమాటపై ఉన్నారు, నాకు అనంతపురం కావాలనిఉంటేవచ్చు, అదీ కాక నాకు దగ్గరఉన్న కర్నూలోగాని, మా వూరిలోగాని ఉండాలనిఉంటేవచ్చు. ఇలా ప్రతివారు అనుకొని ...

... రాజధాని విషయంలో ఎట్టిపలపాటూ ఇచ్చేవారెక్కడ లేదని అసందిగ్ధంగా ప్రకటించాలి.

రాష్ట్రాన్ని సంపాదించుకోగలిగిన మనం రాజధానివిషయంలో పరువీత నిర్ణయానికి రాగలమని, రాజధాని కొరకు అనీ, "తాత్కాలిక" రాజధాని కొరకు రాష్ట్రాన్ని వదులుకునేటంత అవివేకులంకామని, ఇతరులు పన్నిన వలల్లో పడే అమాయకులం ఎన్నటికీ కాదని నిరూపించుకోవాలి."

ఈ పైనాక్యాలను దృష్టిలోనిడుకొని ఆంధ్రులు ఆంధ్రరాష్ట్రస్వార్థ సిద్ధికి అనుకూలంగా త్వరలో రాజధాని నగరాన్ని నిర్ణయించుకోగలరని ఆశిస్తున్నాను.

రచన: గుడిపాటి శ్రీహరికృష్ణ

విజయనగర మహారాజా సంస్కృత కళాశాల విద్యాసంతతి

ప్రథమ వార్షికోత్సవం

విజయనగరం, మార్చి 22: విజయనగరం మహారాజా సంస్కృత కళాశాల విద్యాసంతతి ప్రథమ వార్షికోత్సవం ఉగాదినాడు జరిగినది. ఉదయం వేద వేదాంగ సభ జరిగినది. బ్రహ్మశ్రీ కరుణించిన సీతారామస్వామి శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. సభ్యులు విషయములను వివరిస్తూ పలువురు విద్వాంసులు ప్రసంగించారు. మధ్యాహ్నం, సమాలోచక వర్గం, కార్యనిర్వాహకవర్గం, వ్యయ పరీక్షక వర్గం, యేర్పరుప బడినవి.

సాయంత్రం జరిగిన సభకు బ్రహ్మశ్రీ కరుణించిన సీతారామస్వామి గారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు ప్రసంగిస్తు అందరూ గ్రాంథిక భాష నే స్వీకరించాలనీ, వ్యవహారికంవలన నష్టము కలుగుచున్నదనీ, విద్యార్థులు పరీక్షా దృష్టితో గాక విజ్ఞానసముపార్జన దృష్టితో విద్య నభ్యసించాలనీ అన్నారు. మహారాజ శ్రీమతి లలితాకుమారీదేవిగారు, వివిధ ప్రముఖులు, పంపిన శుభాకాంక్షలు సభలో చదివారు. ఎస్టేటు కలెక్టరు గారు విద్యాసంతతిని ప్రశంసిస్తూ మాట్లాడారు. పిదప కష్టపద్యముల పోటీ జరిగినది. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో ప్రతి సంవత్సరం విద్యార్థులు యిలాంటి సభ్యసభలు జరుపాలనీ, ప్రాచీన సంప్రదాయములు విడనాడరాదనీ విజ్ఞప్తి చేశారు. వందన సమర్పణతో సభ ముగిసినది.

తన్నస్ చెట్టి హైస్కూలు వార్షికోత్సవం

తిరువళ్ళూరు, మార్చి 24: శ్రీ కల్లి తన్నస్ చెట్టి హిందూ హైస్కూలు వార్షికోత్సవం మొన్న మద్రాసు వ్యవసాయమంత్రి శ్రీ నాగనగౌడ్ గారి అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. కె. ఆర్. దీక్షితులు గారు నివేదిక చదివారు. అనంతరం వివిధపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. విద్యార్థులు 'వాసవి' అను తెలుగునాటికను, 'వరూధిని విద్య' అను తమిళ నాటికను, 'మిడ్ సమ్మర్ నైట్స్ డ్రీం' లో ఒక రంగం ఇంగ్లీషులోను ప్రదర్శించారు. కుమారి విశాలాక్షి 'కోయుత్తపర్తి' ప్రదర్శన జరిగింది.

భీమునిపల్లి హైస్కూలు వార్షికోత్సవం

భీమునిపల్లి, మార్చి 24: స్థానిక శ్రీ రంగనాయకమ్మ హైస్కూలు విజ్ఞానసమితుల వార్షికోత్సవం 11-వ తేదీన జరిగినది. శ్రీ గార్లంక వీరవెంకట సత్యనారాయణగారు ఉదయం జరిగిన సభకు అధ్యక్షత వహించారు. విద్యార్థులకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ముక్కు ఈశ్వరరావుగారు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ విరుదుల బంగారురాజుగారు ప్రసంగించారు. సాయంత్రం కార్యక్రమానికి శ్రీ వి. వి. నరసింహారావుగారు అధ్యక్షత వహించారు. విద్యార్థులు బృందకథను ఉపాధ్యాయులు 'శిఖరాలు' అను నాటికను ప్రదర్శించారు.

ఉపాధ్యాయ పండితపరిషత్తు వార్షిక సభ

కావలి, మార్చి 20: ఆంధ్రోపాధ్యాయ పండిత పరిషత్తు కార్యదర్శి బి. వి. సుబ్రహ్మణ్య శర్మ గారిలా వ్రాస్తున్నారు.

"ఈనెల 28 తేది కావలిలో రాష్ట్రీయోపాధ్యాయ పండిత పరిషత్తు యొక్క 18 వ వార్షిక మహాసభ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారి యాజమాన్యమున జరుప నిశ్చితమైనది. విద్యాశాఖా డైరక్టరు శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు గారు మహాసభ నుపక్రమించుట కంగీకరించారు. ఆ సందర్భమున జరుగు కవితాగోష్ఠిలో పాల్గొన దలచినవారనీ, తమ శాఖా సంఘములవారు తమ తీర్మానములను 26-3-53 లోగా కార్యదర్శి పేరిట పంపవలసినదీ, వివిధ మండలములలోని పండితోపాధ్యాయులు తప్పక విచ్చేసి మహాసభను దిగ్విజయముగ జరుప కోరుచున్నాను."

హిందీ పండిత పరిషత్తు

చిత్తూరు, మార్చి 24: జిల్లా హిందీ పండిత పరిషత్తు తృతీయ వార్షిక సభ మొన్న ఆదివారం శ్రీ సి. శ్రీనివాస అయ్యంగారు అధ్యక్షతన జరిగినది. అధ్యక్షులు ప్రసంగిస్తూ హిందీపట్ల ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. పిదప శ్రీ పొట్టి శ్రీరాములు గారి స్మృతికి సభ వారు సంతాపం ప్రకటించారు. అనంతరం రాబోవు సంవత్సర కార్యవర్గం ఎన్నిక జరిగింది.

రాష్ట్ర హిందీమహాసభ : భాషావిషయిక చర్చ

[illegible], మార్చి 21: మొన్న సాయంత్రం హిందీ ప్రచారక విద్యాలయ విద్యార్థులకు హిందీలో వక్తృత్వపు పోటీలు జరిగినవి. ప్రథమ ద్వితీయ స్థానములు పొందిన [illegible] బహుమతులు [illegible].

సాయంత్రం [illegible] "విద్యావిధానంలో భాషల

గుంటూరు మున్సిపల్ కౌన్సిలు

పట్టణ ప్లానింగు ఆఫీసరును బదిలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మార్చి 22. గుంటూరు పురపాలక సంఘ అవసర సమావేశం మొన్న సాయంకాలం పురపాలక సంఘ భవనంలో జరిగింది. శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు అధ్యక్షత వహించారు. మున్సిపల్ మార్కెట్ అమ్మకములకు రూ. 57000 లను శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారికి, జంతువధశాలకు రు 12726/లను జనాబ్ మహబూబ్ ఖాన్ గారికి, బస్సుస్టాండుకు రు 7,200/లను జనాబ్ షేక్ ముస్తాఫ్ గారికి, కొర్లుస్టాండు రు 4.260/లను శ్రీ కాకాని కోటేశ్వరం గారికిని అంగీకరిస్తూ తీర్మానం చేశారు.

శ్రీయుతులు యం. నారాయణస్వామి, వరికూటి వెంకటరెడ్డి గారు టౌను ప్లానింగ్ ఆఫీసరును బదిలీ చేయాలి అని ప్రతిపాదించ తీర్మానంపై కొంతచర్చ జరిగి అందుపై వారిని బదిలీ చేయవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. ఈ చర్చలో శ్రీ వై. తిరుపతయ్య, జంగాలపల్లి లక్ష్మయ్య, జొన్నలగడ్డ రామలింగయ్య, రావుపూడి సుబ్బారావు, కె. వి. రెడ్డి గారలు పాల్గొన్నారు.

ప్రథమాంధ్ర నాటకకళారాధక మహాసభ

విజయనగరం, మార్చి 20: స్వర్గీయ బళ్ళారి రాఘవ స్మారక దినోత్సవ సందర్భమున ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో నాటకములు నాటికల పోటీలున్న ప్రథమాంధ్ర నాటక కళారాధక మహాసభయున్నూ శ్రీ మాదల పెద్ది వెంకటరామయ్యగారి అధ్యక్షతన జరుగునని వేందుల జగన్నాథరావు (రాఘవస్మారక దినోత్సవ సంఘ కన్వీనరు) గారు తెలుపుచున్నారు.

ఆంధ్రదేశమునందలి నిఖిలాంధ్ర నాటక సమాజములను తమ ప్రతినిధులను పంపవలెనని ఒక్కొక్క సమాజమున కిరువురు ప్రతినిధులను పంప వచ్చునని, డెలిగేటు రుసుము 2 రూ. లని తీర్మానములు ఏప్రిల్ 15 వ తేదీలోగా ఉత్సవసంఘమున కందచేయవలెనని కూడ వీరు కోరుచున్నారు. ప్రతినిధులకు భోజన వసతి సదుపాయములుత్సవ సంఘము వారే చేయుదురు.

"సాగరం" అను విషయంమీద గుంటూరు హిందూ కళాశాలా విభాగాధ్యక్షులు శ్రీ మండలపర్తి ఉపేంద్ర శర్మగారు చర్చను ప్రారంభించారు. శ్రీ శాస్త్రి కళాశాలా సంస్కృతోపన్యాసకులు ప్రారంభంలో సంస్కృతంలోను తరువాత తెలుగులోను సుదీర్ఘోపన్యాసం చేశారు. సంస్కృత ప్రాశస్త్యాన్ని ప్రాముఖ్యాన్ని సకారణంగా సోదాహరణంగా నిరూపిస్తూ, హిందీభాష సంస్కృతపద భూయిష్టమైందిగా రూపొందించుకొని అట్టిదానినే ప్రచారంలోకి తేవాలని సలహాయిచ్చారు. సంస్కృతం విశేషవ్యాప్తికి తేవలసిన అవసరాన్ని సూచించాలన్నారు.

తరువాత గాడిచర్ల వారు హిందీవిషయంలో శ్రీ శర్మగారితో పూర్తిగా ఏకీభవించ గలిగినా సంస్కృత విషయంలో కొద్దిపాటి భేదాభిప్రాయం తమకు కలదన్నారు. శర్మగారి విస్పష్ట భావ ప్రకటనకు వారిని అభినందించారు. మాతృభాషకు ప్రాధాన్యత అంతర్జాతీయ ఉపయోగానికి హిందీ ఆవశ్యకత, విపులీకరించి ప్రస్తుత అంగానికిగల స్థానంలో మార్పు రావాలంటూ చర్చను ముగించారు.

గుంటూరు హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవం

ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభల సందర్భంలోనే పట్టణ హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవం రాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ బూదరాజు సుబ్బారావుగారు కార్య నివేదిక సమర్పిస్తూ మండలి ఆశయాలు వివరించారు. సహాయ కార్యదర్శి వంకాయలపాటి శేషావతారంగారు [illegible] పురప్రముఖులకు, స్థలమిచ్చి తోడ్పడిన కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారికి, సేవలుచేసిన స్వయంసేవకవర్గాన్ని పంపిన హిందూ కాలేజి హైస్కూలు ప్రధానోపాధ్యాయులకు, [illegible] ప్రధాన కార్యదర్శులకు ప్రేమీ మండలి అధ్యక్షులైన శ్రీ జె. వి. ప్రసన్నాచార్యులు గారికి ప్రత్యేకాభివందనాలు అందజేశారు. తరువాత భోజనానంతరం రాత్రి పదిగంటలనుండి నాటికామండలి వారిచేత "అంతర్వాణి" నాటక, [illegible] "ఆకలి" అనే నాటక ప్రదర్శించారు.

రెండు రోజులలో ప్రదర్శించిన నాటకాల్లో "అంతర్వాణి" ప్రదర్శనం ప్రథమస్థానం వహించిందని, [illegible] ప్రకటించారు. వందన సమర్పణంతో సభలు ముగిసినవి.

వ్యాకరణ నియమాలపై తిరుగుబాటు

ఆంధ్రసాహిత్యాభివృద్ధికి గోపాలరెడ్డిగారి సూచన

నెల్లూరు, మార్చి 23: నెల్లూరు ఆంధ్రసభాభవనమునందు అభినవ తిక్కన, సాహిత్య స్థాపక, మహోపాధ్యాయ ఇత్యాది బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ దువ్వూరి సుబ్రహ్మణ్యశర్మగారి చిత్రపటావిష్కరణ సన్మాన సభ మొన్న 21 వ తేదీన జరిగింది. సభకు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, పూలుగూరు శివరామయ్య, గాజులపల్లి హనుమచ్ఛాస్త్రి, మోపర్తి రామకృష్ణయ్య మొదలగువారు ఉపన్యసించారు.

సుబ్రహ్మణ్యశర్మగారి ప్రతిభ సంపత్తిని, గురించి గోపాలరెడ్డిగారు యిలా ప్రసంగించారు. "శర్మగారితో నాకు అట్టే పరిచయం లేదు కాని, వారిని గూర్చి యెక్కువగా విన్నాను. వారి యమూల్య గ్రంథములు చదివాను. శ్రీ శర్మగారు సాహిత్య కోవిదులు, కవులు, పండితులు, విమర్శకాగ్రేసరులు, ఆధ్యాత్మిక వేత్త. ఒక్క మాటలో చెప్పాలంటే శ్రీ శర్మగారొక 'సాహిత్య కేంద్రము' వీరి శిష్యులకు వీరు ప్రసాదించిన విజ్ఞానవిద్య అమోఘమైనది. శర్మగారి పాండిత్యప్రకర్ష గ్రహించి ఆంధ్రులు, వీరి కెంతెనో సన్మానించారు. అనేక బిరుదము లిచ్చారు. వీరి శిష్యులు, సాహిత్యరంగమున అసమాన ఖ్యాతి గడించిరి. అంతేగాక, వీరికనేక మంది ఏకలవ్యులు గలరు. అందుచే, వీరిని నేను "సాహిత్య ద్రోణాచార్య" అని పిలుచుటకు యిష్టపడుతున్నాను. ఈ దినం వీరి చిత్రపటమును ఆవిష్కరించి సన్మానించుటయే గాక, వీరి గ్రంథము లన్నియు కొన్ని సంపుటములుగా ముద్రించిన యెడల, అది చాలా ఉపయోగముగా నుండును. అవసరముగూడా. ఆ కార్యమునకు నేను 116 రూపాయలు యిచ్చుటకు వాగ్దానము చేస్తున్నాను. నాకు ఆంధ్ర సారస్వత విషయమై కొన్ని సందేహములు గలవు. ఆ సందేహముల కన్నింటికి, శర్మగారు, వ్యాసరూపమున గాని, లేక వారి వెలువడబోవు యితర గ్రంథములలో గాని జవాబు లిచ్చిన, కృతజ్ఞుడను.

ఆంధ్రసాహిత్య రంగము, యాభై సంవత్సరముల క్రింద నెట్లుండినది? ఇప్పుడే విధముగా నున్నది. ఈ మధ్య కాలంలో భాషారంగంలో ఉద్భవిల్లిన విప్లవము భాషాభివృద్ధికరమా? లేక అభివృద్ధి నిరోధకమా? ప్రపంచములో ప్రతి విషయములోను మార్పు అవసరము. మార్పు లేకుంటే అభివృద్ధి లేదు. అభివృద్ధి లేకుంటే, అది వినాశానికి దారితీస్తుంది. అలాగే, భాషా రంగంలోగూడ విప్లవం రావాలి. ఆంధ్ర భాష లేక సాహిత్యంలో, ప్రపంచ సాహిత్యంలో విశిష్టస్థానాన్ని పొందాలంటే, మన తెలుగుభాష యెంతో అభివృద్ధి గాంచాలి. భాషా విషయమై, వ్యాకరణ బద్ధ రచనా విషయమై, పండితులు మంకుపట్టు విడవాలని నా యభిప్రాయము. వ్యాకరణ బద్ధంగా ఈ రోజుల్లో యెంత మంది రచయితలు వ్రాస్తున్నారు. వ్యాకరణ బద్ధంగా వ్రాస్తాంటే, యీ రోజుల్లో, యింతమంది రచయితలు యేవిధంగా ఉద్భవిల్లియుండేవారు? యేవిధంగా, మన ఆంధ్ర దేశంలో, పత్రికలు, కావ్యములు నిండుకుంటున్నాయి. అది ప్రజాభిమానాన్ని, యే విధం గానయినా గోల్పోతున్నాయా? వాటిని ప్రజలు ఆదరించుట లేదా? కవుల కావ్యములకంటే, ఆధునిక సాహిత్యంలో ప్రజాభిరుచి పెంపొందడానికి కారణ మేమిటి? ఈ అరసున్నలు, విసర్గలు, శకటరేఫములు, మొదలగు వాటికి భాషలో స్థానమెందుకు? ఈ ప్రతిబంధకాలు లేకుండా సాహిత్య రంగంలో విశృంఖల విహారము చేస్తే, వారిని యీ రోజుల్లో ప్రజలు గౌరవిస్తున్నారా? నిరాదరిస్తున్నారా? మొదట్లో శ్రీ రవీంద్రనాథ టాగూరు రచనలలో తప్పులెంచి, ఒప్పులుగా వ్రాయమని, బెంగాలులో విద్యాధికారులు విద్యార్థులను పరీక్షలలో అడుగుచుండే వారు. దానికి కారణం? అతడు వ్యాకరణ సూత్రములను అధిగమించి, కవితలో స్వేచ్ఛా విహారం చేశాడని. అంత మాత్రంచేత టాగూరు తక్కువ వాడయినాడా? సాహిత్య రంగంలో విశ్వ ఖ్యాతి గడించలేదా? గాబట్టి సాహిత్యంలో అనవసరమని తోచిన ప్రతిదు వ్యాకరణ అవధులను దాటి, స్వేచ్ఛావిహారం చేయుట మంచిదని నా అభిప్రాయము. సున్న, అరసున్న, విసర్గము, శకటరేఫ, లఘుగణములకు భాషలోగల స్థానాన్ని సంకేతం ప్రశ్నించాలి. హిందీ, బెంగాలీ భాషాసాహిత్యము పురోభివృద్ధిగాంచిందంటే వారు కొంత వ్యాకరణ శాసనోల్లంఘనము చేశారు. కాబట్టి, దేశ, కాల, పాత్రలను బట్టి మనంకూడా మారాలి. సాహిత్యంలో విప్లవం రావాలి. అవసరమైతే, [illegible] శాసనోల్లంఘనం [illegible] నా అభిప్రాయము. గాంధీమహాత్ముడు 1930-32 లో 1940-42 లో, శాసనోల్లంఘనం చేసి, మహా ఘనవిజయం సాధించినాడు. ఆ కోవిదంగా, పొట్టి శ్రీరాములు గారు, స్వామి మున్నగు వారి సలహాలను పాటించకుండా, ఆంధ్రరాష్ట్రసిద్ధికి ప్రాణోపవాసము చేసి [illegible]. సాహిత్య రంగంలో కూడా శాసనోల్లంఘనము, కొంతమట్టుకు అవసరము. భాషలో విప్లవం రావాలి. భాషకు అప్పుడే నూత్న తేజస్సు కలుగుతుంది. తిరుగులేని అమూల్య సాహిత్యం ఉద్భవించుచుండి. నే చెప్పిన పైసమస్యలను భాషాకోవిదులు పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను." అని చెప్పి శర్మగారి చిత్రపటము ఆవిష్కరించిరి.

బ్రహ్మశ్రీ దువ్వూరి సుబ్రహ్మణ్య శర్మగారికి, ఆంధ్రసభవారు పట్టుబట్టల జత 116 రూప్యములు. దొడ్ల శంకర రెడ్డిగారు, ఆంధ్రసభ ద్వారా 116 రూపాయలు బహూకరించారు. ఆంధ్రసభ వారు [illegible] దువ్వూరి సుబ్రహ్మణ్యశర్మ గ్రంథాలయము [illegible] 116 రూ. మొత్తం 232 రూ. శ్రీ [illegible] వెంకటకృష్ణయ్యగారు, శ్రీ [illegible] సమర్పించుచున్నారని ప్రకటించారు. వందన సమర్పణతో సభ ముగిసినది. (స్వ. వి.)

వియత్‌నామ్ సైన్యాలకు అమెరికాసాయం

జనరల్ మార్కుక్లార్కు సూచన

హాంగ్ కాంగ్, మార్చి 23: క్రొత్తగా యేర్పడిన వియత్ నామ్ సైన్యాలకు తగినంత సహాయం చేయమని త్వరలో అమెరికాకు తాను సూచించనున్నట్లు కొరియాలో సమితి సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ మార్కుక్లార్కు యీ వేళ యిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నాడు.

ఇండోచైనాలో కొంతకాలంపాటు పర్యటించి జపాన్ తిరిగి వెడుతూ జనరల్ క్లార్కు యీ వేళ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా యిలా అన్నారు:

"కొరియాలో యుద్ధపరిస్థితి నాకు కనిపించడం లేదు. కొరియా యుద్ధానికి ఇండోచైనాలో జరుగుతున్న యుద్ధానికి పోలిక లేదు. కొరియాలో యుద్ధ సరిహద్దు అనేది ఒకటున్నది. ఇండోచైనాలో అటువంటి దేమీ కాదు. యెక్కడ పడితే అక్కడే గెరిల్లాలు ప్రత్యక్షమవుతారు."

బూరెళ్ళగడ్డ సుబ్బయ్యదే అదృష్టం!

కడప, మార్చి 24: ఇక్కడ గత మంగళవారం 17 వ తేదీ సాయంత్రం సూర్యాస్తమయం వేళ రంగు రంగుల వెలుగుతో, ఒక చిన్న తోక లాంటి వస్తువు ఆకాశ మార్గాన పోవడం చూచి జనం విభ్రాంతులై అది తోక చుక్కనీ, కొత్త మారణాయుధమనీ అనుకుని దాని వెంబడే పడ్డారు. కాని అది మాయమై పోయింతరువాత ఎక్కడివాళ్ళు అక్కడ వెళ్ళిపోయారు.

కాని యింతకూ దాని అంతు కనుక్కొనే అదృష్టం యిక్కడకు సమీపంలో వున్న ఎర్రయాసుపల్లి గ్రామస్థుడు బూరెళ్ళగడ్డ సుబ్బయ్యకే లభించింది. రాత్రి వేళ అంతా నిద్దర పోతూ వుండగా ఒక వింతశబ్దం విని, గ్రామస్థులు లాఠీలు, గొడ్డళ్ళు, మొదలైన ఆయుధాలు ధరించి ఆ "మారణాయుధాన్ని" నాశనం చేయడానికి బయలుదేరారు. ఆ వింతవస్తువు బూరెళ్ళగడ్డ సుబ్బయ్య పొలంలో పడింది. అనుగులో అడుగేసుకుంటూ దాన్ని సమీపించి చూసేసరికి వాళ్ళభయం పోయింది. అది ఇరుకు సామగ్రితో అల్లి [illegible] కట్టబడిన ఒక చిన్న బుట్ట వాంటిది. దాంట్లో రంగురంగుల ఎలెక్ట్రిక్ బల్బులు వున్నాయి. ఆ బుట్టకు తగిలించివున్న కాగితంవిప్పి చదివారు. ఇంతా చేస్తే, అది ఒక 'వాతావరణ పరిశీలక సాధనం!' బెంగుళూరులోని తాతా అబ్జర్వేటరీవారు దాన్ని గాలిలోకి వదిలారు. వెంటనే శ్రీ ఎ. యస్. రావుగారికి కబురు చెయ్యగా ఆయన కడపకు వచ్చి, ఆవస్తువు స్వాధీనం చేసుకుని సుబ్బయ్యకు రు 20/-లు బహుమతి యిచ్చారు.

దుద్దుకూరులో మద్యనిషేధ దాడి: 11 మంది అరెస్టు

చీరాల, మార్చి 20: యిక్కడికి షుమారు 20 మైళ్ళ దూరములోయున్న దుద్దుకూరు గ్రామంలో చీరాల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఇంకొల్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు తదితర సిబ్బందితో కలసి క్రిందటివారం దాడి చేసి 7 సీసాలు బట్టీ సారాయిని పట్టుకొన్నారు. ఆసందర్భములో 7 గురిని అరెస్టు చేశారు. అక్రమ సారాయి తయారు చేయుచుండగ మరో 4 గురిని అరెస్టు చేశారు. వారివద్దనుంచి 21 గాలెన్ల అక్రమ ఊటను పట్టుకొన్నారు. వారందరిని దరిమిలాను జామీను మీద విడుదల చేసి 11 మంది ముద్దాయిలమీద మద్యనిషేధ చట్టంక్రింద కేసులు రిజష్టరు చేసిరి.

విద్యుచ్ఛక్తి దొంగతనం తిరుపతిలో ఒకని అరెస్టు

తిరుపతి, మార్చి 22: పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు యం. అరుణాచలంగారు, యిక్కడ ఒక బియ్యం మిల్లులోని డ్రైవరు దొరస్వామిని అరెస్టు చేశారు. మోటరుతో నిమిత్తం లేకుండా మెయిన్ లవద్ద నుంచే, తీగలద్వారా విద్యుచ్ఛక్తిని, సరాసరి ఇంజనుకు ప్రసరింప చేస్తున్నాడని, మిల్లును రాత్రిపూట నడుపుతున్నాడని ఐ. పి. సి. 379 సెక్షన్ క్రింద యితనిపై నేరం ఆరోపింపబడింది. కేసు 30-వ తేదీకి వాయిదా వేయబడింది.

తిరుత్తని తాలూకాలో కరువు పరిస్థితులు

తిరుత్తని, మార్చి 24: ఈ తాలూకాలో కరువుతీవ్రముగానున్నది. పంటలు పాడైనవి. గత 5 సం. ల నుంచి సరిగ వర్షాలు లేవు. బావులు, కాలువలు ఎండిపోతున్నవి. ధాన్యంధరలు విపరీతంగా పెరుగుతున్నవి. తిరుపతి దేవస్థానం ఎస్టేటువారు శిస్తుబకాయిలు రైతులవద్ద నుంచి నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. గంజికేంద్రాలు తెరిచి పెట్టాలని, బకాయిలు [illegible] చేయాలని, శిస్తువసూళ్ళు వాయిదా వేయాలని తాలూకాలోని రైతులు ప్రభుత్వాన్ని కోరనున్నారు. ఈ సందర్భంలో రైతు మహాసభ జరపాలనికూడా రైతుసంఘం వారు ప్రయత్నిస్తున్నారు. స్వ. వి.

కొల్లిపరలో అగ్నిప్రమాదము

తెనాలి, మార్చి 21: తెనాలి తాలూకా కొల్లిపర గ్రామములో యీ నెల 18 వ తేదీన హరిజనవాడలో అగ్నిప్రమాదము సంభవించినది. 28 గృహములు 6 గడ్డివాములు దహనమైనవి. షుమారు పదిబస్తాలధాన్యము వ్యవసాయ పరికరములు నాశనమైనవి. మొత్తము నష్టము 9000—లుండునని అంచనా వేయబడినది.

ఈ వార్త తెలియగానే వెంటనే తెనాలి అగ్నిమాపకదళమువారు శ్రీయుతులు యస్. కె. యన్. ప్రకాశరావుగారి ఆధ్వర్యానవచ్చి వెంటనే మంటలనుచల్లార్చి పరిస్థితి అదుపులోనికి తీసికొనివచ్చారు. (స్వ. వి.)

పెరవలిలో అగ్నిప్రమాదం

పత్తికొండ, మార్చి 24: ఇక్కడికి సమీపములో యుండే పెరవలి గ్రామములో సరిగా ఉగాది పండుగ రోజు 6 గడ్డివాములు నిప్పు అంటుకొని కాలిపోయినవి. సుమారు రూ. 2000/-నష్టమని అనుకుంటూన్నారు.

ఆకుమళ్లలో అగ్నిప్రమాదం

కోవెలకుంట్ల, మార్చి 24: పగటి వేళ కోవెలకుంట్ల తాలూకా ఆకుమళ్ల గ్రామములో ఏడు పెద్దవాములు అగ్నిప్రమాదమునకు గురిఅయినవి. తాత్కాలిక అగ్నిమాపక దళమువారు వచ్చి మంటలు ఆర్పిరి. నష్టము వెయ్యి వేల రూపాయలు యుండునని భావించబడుచున్నది.

(స్వ. వి.)

'హైదరాబాద్ సంస్థానాన్ని విభజించి తెలుగు ప్రాంతాన్ని సమ్యాంధ్రరాష్ట్రంలో చేర్చివేయాలి'

రాష్ట్రపతి రాజెన్‌బాబును అభ్యర్థిస్తూ సంస్థాన శాసనసభలో అనధికార తీర్మాన ప్రతిపాదన

దక్షిణాపథంలో ప్రస్తుత రాష్ట్రాలు సాంస్కృతిక, సాంఘిక వికాసానికి ప్రతిబంధకంగా వున్నవని ఫ్రంట్ సభ్యుని విమర్శ

హైదరాబాదు, మార్చి 24 : "భారతరాజ్యాంగంలోని 3-వ నిబంధన ననుసరించి హైదరాబాదు సంస్థానంలోని తెలంగాణా ప్రాంతాన్ని సంస్థానంనుంచి విడదీసి, ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రంలో కలపడానికివీలుగా ప్రజాసభలో ఒక బిల్లు ప్రవేశపెట్టమని భారతప్రభుత్వానికి సలహా ఇవ్వవలసిందిగా యీ సభవారు రిపబ్లిక్ అధ్యక్షుణ్ణి అభ్యర్థిస్తున్నారు," అని పీపుల్సు డెమోక్రటిక్ పార్టీకిచెందిన శాసనసభ్యుడు శ్రీ కె. వెంకట్రామరావుగారు అనధికారతీర్మానం సంస్థాన శాసనసభలో యీవేళ ప్రవేశపెట్టారు.

స్పీకర్ కాశీనాథరావు వైద్యసభకు అధ్యక్షతవహించారు. ఆ అనధికార తీర్మానంలో ఇంకా యిలా వున్నది.

"దక్షిణాదిన హైదరాబాదు సంస్థానం మొదలయిన రాష్ట్రాలను బ్రిటిష్‌వారు తమకు వీలుగా వారి హయాములో యేర్పాటుచేశారు. ఈ యేర్పాటు సక్రమంగా లేదు. అందువల్ల ఆయాభాషలకు చెందిన ప్రజల సాంఘిక ఆర్థికాభ్యున్నతి కేమి, వారి ...

...

హైదరాబాదును విభజించాలనే సంస్థానంలోని ప్రజలందరి అభిప్రాయం. సంస్థానాన్ని విభజించి భాషాధారక రాష్ట్రాలలో తమ ప్రాంతాలను కలపాలని ఇక్కడి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఆ విధంగా చేసినట్లయితే దక్షిణాపథం యొక్క రూపురేఖలే మారిపోగలవు. భాషాధారక రాష్ట్రాలేర్పడితే ఆయాభాషలు, సంస్కృతుల అభివృద్ధికి చక్కటి పునాది యేర్పడగలదు. అవిధంగా దక్షిణ భారతీయులు మిగతా భారతీయులకు సాంస్కృతిక రంగంలో మార్గదర్శకులు కాగలరు.

"నిజామ్‌నవాబు పరిపాలనకు స్వస్తి చెప్పబడిన తరువాత సంస్థానాన్ని విభజించగలమని హైదరాబాదు కాంగ్రెసు కూడా ప్రజలకు వాగ్దానం చేసింది. యిప్పుడీ విషయంలో కాంగ్రెసువారు ఎందుకు జంకుతున్నారో అర్థంకావటంలేదు. రాజ్యాంగపరిషత్తు ...

...

"ఇంతవరకు ఆ వాగ్దానం నెరవేరలేదు. ఈ విధంగా ఏ రాష్ట్రానికైనబడితే ఆ రాష్ట్రానికి వ్యయంటుర్దయాధికారవిచ్ఛేదం రాజ్యాంగానికి విరుద్ధమని అంటున్నారు. అదే నిజమైతే ప్రజాభిమతం ప్రకారం రాజ్యాంగాన్ని సవరించాలి. అందుకు రాజ్యాంగ పరిషత్తు నేర్పరచాలి."

ఈ అనధికార తీర్మానం గురించి శాసనసభలో రేపు చర్చజరుగుతుంది. (స్వ. వి.)

జమ్మూ ఆందోళన

ఢిల్లీలో 16 అరెస్టులు

న్యూఢిల్లీ, మార్చి 24 : ప్రజాపరిషత్తు ఉద్యమాన్ని సమర్థిస్తూ హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్తు, జనసంఘాలు సాగిస్తున్న అలజడి సందర్భంలో ఢిల్లీ పోలీసులు నేడు 16 మందిని అరెస్టుచేశారు. ఢిల్లీ రాష్ట్ర జనసంఘ కార్యదర్శి మన్మోహన్‌లాల్ గుప్తగారుకూడ నేటి మధ్యాహ్నం ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద అరెస్టయినారు.

ముల్కీఉద్యమంలో పోలీస్‌కాల్పుల ఫలితంగా మరణించినవారి కుటుంబాలకు నెహ్రూ విరాళం

—హైదరాబాద్ ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 24: "క్రిందటి సెప్టెంబరు 3, 4 తేదీలలో ఈ నగరంలో జరిగిన ముల్కీ ఉద్యమ సందర్భంలో జరిగిన కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు ప్రధాని నెహ్రూ పదివేలరూపాయలు విరాళంగా యిచ్చారు. సంస్థానప్రభుత్వం కూడా మరొక పదివేలరూపాయలువిరాళంగాయిచ్చింది." అని పి. డి. ఎఫ్. శాసనసభ్యుడు జనాబ్ సయ్యద్ హుస్సేన్ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ఈవేళ శాసనసభలో చెప్పుడుంచారు.

...

హెచ్. వెంకట్రామరావుగారి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. ప్రభుత్వం చేసే పనులను ప్రజలు చక్కగా అర్థంచేసుకోవడానికి సహాయపడే ప్రసంగాలు మొదలయిన వాటన్నింటి ప్రచురణకు ప్రభుత్వం సహాయపడుతుందనీ, సమాచార సేకరణ శాఖ ఈ విషయంలో ఇంతవరకు ఎటువంటి వివక్షత పాటించలేదనికూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంలో అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి ఇలా అన్నారు.

"ప్రభుత్వ కార్యకలాపాలను ప్రకటిస్తూ ప్రతిపక్ష నాయకుడు ప్రసంగిస్తే అది తప్పకుండా ప్రకటించబడుతుంది."

...

... జిల్లాలో అమలు జరుగుతున్నవనీ, ప్రధానినెహ్రూ, ఆచార్య వినోబాభావేగారలు ఆ కేంద్రాలను సందర్శించి ఇంకా ఎక్కువగా అక్కడివారికి సహాయం చేయాలని సూచించారు. తదనుగుణంగా అక్కడి అనాథస్త్రీల సహాయార్థం ఆ జిల్లాలో కుటీర పరిశ్రమలలో శిక్షణ ప్రారంభించబడిందనికూడా శ్రీబిందూ ఈసందర్భంలో అన్నారు. ప్రధాని నెహ్రూ సూచన ప్రకారం పునరావాస సంఘం ఏర్పరచబడిందనీ, నిరాశ్రయులకు సహాయం చేసే నిమిత్తం 50 లక్షల రూపాయల వ్యయంతో ఒక ప్రణాళిక పరిశీలించబడుతున్నదని కూడా శ్రీ బిందూ వెల్లడించారు. (స్వ వి)

రష్యాతో పాశ్చాత్యదేశాల సంబంధం

వనీస్, మార్చి 23 : సోవియట్ రష్యాతో పశ్చిమ రాజ్యాలు చక్కటి ఆర్థిక రాజకీయ సంబంధాలు నెరపుకునే అవకాశాలు పుష్కలంగా వున్నవని ఇటలీ వామపక్షనాయకుడు పియట్రో నెన్ని నిన్న అన్నారు. ...

సియాల్కోట్‌లో కర్ఫ్యూ ఉత్తర్వు రద్దు

...

టర్కీలో భూకంపాలు

ఇస్తాన్బుల్, మార్చి 23 : ఈశాన్య టర్కీలో ముష్ అనే నగరం ఈవేళ తీవ్రమైన భూకంపానికి గురి అయింది.

నిన్నటిదినాంలో భూకంపాలవల్ల మొత్తం 250 మంది జనం మరణించినట్లు అధికారరీత్యా ప్రకటించబడింది.

'సూడాన్ ఒప్పందం పూర్తిగాఅమలుకావాలి'

ఆపిమ్మటే బ్రిటన్‌తో చర్చలని మేజర్ సలీం హెచ్చరిక

ఖార్టూమ్, మార్చి 23 : "సూడాన్ ఒప్పందపు అక్షరాలా అమలు జరిగితేనే గాని సూయజ్ ప్రాంతంనుంచి బ్రిటిష్ సైన్యాలను తరలించేవిషయంలో బ్రిటన్‌తో ఎటువంటి సంప్రతింపులు జరపరాదని ఈజిప్టు నిశ్చయించింది అని జనరల్ నజీబ్‌కు సూడాన్ వ్యవహారాలలో సలహాదారు అయిన మేజర్ సలాసలీమ్ ఈవేళ అన్నారు.

ఖార్టూమ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ మేజర్ సలీమ్ ఇంకా ఇలా అన్నారు:

...

పశ్చిమ పంజాబు నూతన మంత్రివర్గం

నాయకుడుగా ఫిరోజి ఖాన్ నూన్ ఎన్నిక

లాహోరు, మార్చి 24 : పాకిస్థాన్ పంజాబ్ ముఖ్యమంత్రి మియాన్ ముంతాజ్ దౌలతానా గారు తమ మంత్రివర్గం యొక్క రాజీనామాను ఇవాళ ఉదయం 10-30 గంటలకు గవర్నరు చంద్రీగర్ గారికి అందజేశారు.

ప్రస్తుతం తూర్పు బెంగాలు గవర్నరుగా ఉంటున్న మాలిక్ ఫిరోజ్ ...

... విశదీకరించారు.

అటు నిమ్మట పార్టీవారు ఫిరోజ్ ఖాన్ గారిని కొత్తనాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పార్టీసభ్యులు 10 మందికి పైగా ఈసమావేశానికి హాజరయ్యారు. నూన్ గారి పేరును దౌలతానాగారే ప్రతిపాదించారు.

మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ గారు త్వరలో నే రాష్ట్రముఖ్యమంత్రి పదవి స్వీకరిస్తారు. ఆయన ఢాకానుంచి గురువారంనాడు ఇక్కడికి రానున్నారు.

పాకిస్థాన్ ప్రధాని ఖ్వాజానజీముద్దీన్ ఆజ్ఞ మేరకే దౌలతానా గారు రాజీనామా పెట్టినట్లు తెలుస్తున్నది.

కొత్తమంత్రివర్గం అధికారం స్వీకరించేదాకా ఇప్పటి దౌలతానా ప్రభుత్వమే ఆపద్ధర్మప్రభుత్వంగా వ్యవహారం సాగిస్తూ వుంటుందని రేడియో పాకిస్థాన్ వార్త ఒకటి నేటి రాత్రి అమ్మతివరులో వినిపించింది.

పదిహేను నిముషాలలో రెండుసార్లు వోటింగు

హైదరాబాదు శాసనసభలో అనధికార బిల్లుల తిరస్కృతి

హైదరాబాదు, మార్చి 24 : హైదరాబాదు శాసనసభ యీవేళ 15 నిముషాల వ్యవధిలో రెండుసార్లు వోటింగు జరిగింది. ఇదివరకు ఎన్నడూ యిలా, ఇంత స్వల్పవ్యవధిలో వోటింగుజరుగలేదు. పీపుల్సు డెమోక్రటిక్ ఫ్రంటుకు చెందిన శాసనసభ్యులు ప్రతిపాదించిన అనధికారబిల్లులకు శాసనసభ అనుమతి నిరాకరించడంతో యీ సంఘటన జరిగింది. సమావేశానికి స్పీకరు కాశీనాథరావు వైద్య అధ్యక్షత వహించారు.

టర్కీనుంచి ఇండియాకు సుహృద్భావ రాయబారులుగా వచ్చిన 13 మంది పార్లమెంటు సభ్యులు ఈ సంఘటనను చూచారు.

హైదరాబాదు కౌలుదారీ చట్టం సవరణకు తాను ప్రతిపాదించనున్న బిల్లుకు అనుమతి ఇవ్వవలసిందని ప్రతి ...

... కలిపించడం సిద్ధాంతరీత్యా మంచిది కాదు. హైదరాబాదు కౌలుదారీ చట్టం సవరించడానికి వీలుగా ప్రభుత్వం యీసమావేశంలో సమగ్రమైన బిల్లు ప్రవేశపెట్టింది. దానిని సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించిన తర్వాత ...

...

యంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారనీ వాటిని నివారించడమే తమ బిల్లుయొక్క ఉద్దేశమనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పాండే అన్నారు.

బిల్లును వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారిలా అన్నారు:

"ఇటువంటిబిల్లు ఇప్పుడు ప్రవేశపెట్టవలసిన అవసరం కనిపించదు. అసలు దుకాణాలచట్టం 1951 లో ప్రవేశపెట్టబడింది. బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలోకూడా యిటువంటిచట్టం అమలులోవున్నది. వాటిలోని మంచి విషయాలను సేకరించి తదనుగుణంగా క్రిందటి శాసనసభా సమావేశంలో మన చట్టంలో అనేక సవరణలుచేశాము. ట్రావెలింగ్ ఏజంట్లు అనేవారు పూర్తిగా యేదో ఒక వృత్తిచేసేవారుగా యీ చట్టం పరిగణించదు. అదరణకు సాధ్యంకాని కోరికలు ట్రావెలింగు ఏజంట్లకున్నవి. ఏదైనా ఒకరకం పనివారలకు ఈచట్టం వర్తింపచేయవలసిన అవసరంవస్తే అందుకుతగిన సమయంలో అవిధమైన ఏర్పాట్లు చేయబడగలవు."

ముఖ్యమంత్రికి సమాధానంగా శ్రీ దేశపాండే యిలా అన్నారు.

"ఈ చట్టంవిషయంలో ఏవో ఇతర రాష్ట్రాలలోనిపద్ధతి ఇలా నేవున్నది కనుక మనంకూడా ఇలానే చెయ్యాలనడం సమంజసంకాదు. ...

...

తరువాత ఆ బిల్లు ప్రతిపాదించే విషయంమీద వోటింగు జరిగింది. అది వీగిపోయింది.

వ్యవసాయ కూలీల వివాదాలను పరిష్కరించే చట్టాన్ని సవరిస్తూ పి. డి. ఎఫ్. శాసన సభ్యుడు శ్రీ కె. శ్రీనివాసరావుగారు ప్రవేశపెట్టదలచిన బిల్లుకూడా వీగిపోయింది. స్వ. వి.

టర్కీ పార్లమెంటరీ రాయబార వర్గం

హైద్రాబాద్ కార్పొరేషన్ స్వాగతం

హైదరాబాదు, మార్చి 24 : 'తమ జాతీయతను, స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవాలని ఇండియా టర్కీ దేశాలు నిశ్చయించుకొన్నవి. ఇదిఈ రెండు దేశాల నడుమగల సామ్య లక్షణాలలో ముఖ్యమైంది. ఈ ముఖ్యలక్షణం ద్వారా ఇండియా టర్కీల నడుమ ఇదివరకే వున్న స్నేహ సంబంధాలు ఇకముందు ఇంకా స్నేహ సంబంధాలు వర్ధిల్లగలవు. మత దృష్టితో సంబంధం లేని ఈ రెండు ప్రజాస్వామిక దేశాలు తమ ఆదర్శాలను దృష్టిలో పెట్టుకుని పురోగమిస్తున్నవి. మిగతా ప్రపంచానికి స్వాతంత్ర్య జ్యోతిని చూపిస్తున్నవి,' ...

...

రేడియో

శుక్రవారం, మార్చి 27 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మద రాసు (బి) వలె, 7-30 మద్రాసువలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా॥. 4 గానసుధ (రి).

సా॥ 5-30 ఆర్టపల్లి ఓబులీరాస్వామి నాదస్వరం, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 సంగీత శిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, [illegible]

[illegible]

అక్టోబరు 1 న రాష్ట్రావతరణ

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్రరాష్ట్రం శాసనసభ ఏర్పడుతుంది.

బళ్లారిజిల్లా భాగాలు

బళ్ళారిజిల్లా విషయం ప్రత్యేకంగా ఆలోచించవలసి వుంది. దీన్ని యే ఒక్క రాష్ట్రంలోనూ చేర్చడానికి తగిన విశిష్ట భూభాగంగా నిర్ణయించటానికి వీల్లేదు. ఇది ద్విభాషా ప్రాంతం. దీన్లో కొంతభాగంలో, కన్నడ భాష మాట్లాడే ప్రజలు అధికభాగం వున్నారు. ప్రస్తుతం దీన్లో పదితాలూకాలున్నాయి. [illegible]

[illegible]

ఆంధ్రరాష్ట్రావతరణ నిర్ణయాన్ని అమలు జరపటానికి అవసరమైన శాసనం, వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టబడుతుంది. [illegible]

పంచవర్షప్రణాళిక జయప్రదం చేసి శ్రేయోరాజ్యస్థాపనకుతోడ్పడండి

యూనియన్ కార్మికమంత్రి గిరిగారి ఉద్బోధ

వుయ్యూరుఫ్యాక్టరీకార్మికకాలనీకి శంకుస్థాపన

విజయవాడ, మార్చి 24: "పంచవర్షప్రణాళికను జయప్రదంగా అమలు జరిపి, భారతదేశంలో శ్రేయోరాజ్యమును స్థాపించగలుగుటకు ప్రజలు తోడ్పడాలి" అని కేంద్రప్రభుత్వ కార్మికశాఖామంత్రి వి. వి. గిరిగారు, [illegible]

[illegible]

కమ్యూనిస్టు నాయకుల విషయమై అమెరికన్ ఉద్యోగులకు భోగట్టా

అసెంబ్లీలో ప్రశ్నలు

[illegible]

శ్రీ సి. వి. కె. రావు: కమ్యూనిస్టుల గూర్చి స్థానిక భోగట్టా వంటిది యేమైనా తెలిపారని అడగవచ్చునా?

జ:- ఈ సంభాషణ వివరాలు రికార్డు చేయబడలేదు. అందువల్ల ఆ సమాచారాలు తెలుపడం సాధ్యంకాదు.

పాకిస్తాన్‌లో నైరాశ్యం

కరాచీ పార్లమెంటులో సభ్యుల తీవ్ర విమర్శలు

కరాచి, మార్చి 24: పాకిస్తాన్ ప్రజలు [illegible]

[illegible]

... వలసవచ్చిన ముస్లిములకు ఆస్తిపాస్తుల విలువ తేమైనా ప్రభుత్వం వారు కట్టారా" అని ఎవరో అడగగా అ విషయం ఆలోచనలో ఉన్నట్లు శరణాగతులమంత్రి కురేషీగారు పాకిస్తాన్ పార్లమెంటులో జవాబిచ్చారు.

సైన్యాలకు కావలసిన ఆయుధాల విషయంలో పరాధీనత కూడదు

ప్రభుత్వానికి పార్లమెంటుసభ్యుల హెచ్చరిక: రక్షణశాఖ డిమాండుపై చర్చ వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 24: రక్షణశాఖ డిమాండును ప్రజాసభ వారు నేడీ చర్చలోనికి తీసుకున్నారు. సైన్యానికి గాను యీ శాఖవారు మొత్తం 234 కోట్ల 80 [illegible]

[illegible]

యుద్ధం తటస్థించి నట్లయితే, సామాన్య ప్రజలకోసం ఉత్పత్తి చేసే పరిశ్రమలు నిరాలస్యంగా యుద్ధోత్పత్తికి మరల పీలయ్యేటట్లు మన పరిశ్రమలను మనం తీర్చి దిద్దుకోవాలి.

శ్రీ కేశవ అయ్యంగారు (కాం. మైసూరు) మాట్లాడుతూ దేశ రక్షణ దళాలకు సరిక్రొత్త ఆయుధ సామగ్రి వుండాలని ఒప్పుకొన్నప్పటికీ, సైనికులను ప్రజలను జాతీయభావ ప్రేరితులనుగా చేసే సమస్య విషయమై శ్రద్ధ వహించాలి. అగ్నిలియరీదళ అభివృద్ధి విషయము, టెరిటోరియల్ ఆర్మీ మున్నగు శాఖల అభివృద్ధి విషయము యెక్కువ శ్రద్ధ వహించాలి అని సూచించారు.

శ్రీ గిరిరాజ శరణ్‌సింగు (స్వ-రాజస్థాన్) మాట్లాడుతూ విమానదళాభివృద్ధికి యెక్కువ ద్రవ్యం కేటాయించాలని, సైనిక విమానదళాభివృద్ధితో పాటు సివిల్ వైమానిక యానమును ప్రోత్సహించాలని కోరారు.

డా॥ సత్యనారాయణ్ సిన్హా గారు మాట్లాడుతూ విదేశీయ సైనికాధికారుల ఏజంట్లను మనం బాగా కనిపెట్టి వుండాలి. [illegible]

[illegible]

శ్రీ మథుర ప్రసాద్ మిశ్రాగారు (కాం. బీహారు) ప్రసంగిస్తూ భారత సైనిక దళాల్లో బ్రిటిషు ఆఫీసర్లను వుంచడం అనవసరము. స్వాతంత్ర్యం చేకూరినతరువాత బ్రిటన్-ఇండియాల మధ్య నూతన సంబంధాలు యేర్పడినవి. బ్రిటిషు సైనికాధికారులు భారతీయులకు శిక్షణ గరపడంవల్ల యెట్టి హానీ కలగదు అని అన్నారు.

శ్రీ గోపాలరావుగారు (కమ్యూనిస్టు మద్రాసు) ఇలా అన్నారు: ఉప ద్రవకరమైన విధముగ భారతదేశం సైనిక సామగ్రికోసం బ్రిటిషు సామ్రాజ్యవాదులపైన ఆధారపడివున్నదని రక్షణబడ్జెటు స్పష్టం చేస్తున్నది. ప్రజాస్వామ్య పద్ధతుల ననుసరించి సైన్యమును పునర్నిర్మించడానికి కాంగ్రెసుప్రభుత్వం యెట్టిచర్యలూ తీసుకోలేదు. సాధారణ సైనికుని జీతానికి ఆఫీసరు జీతానికి యింకా చాలా వ్యత్యాసం వున్నది."

శ్రీ వి. జి. దేశపాండే (ఎన్. డి. -మధ్యప్రదేశ్) ఇలా అన్నారు: దేశ సరిహద్దులను బలపరచడం రక్షణలో అంతర్భాగము దేశభక్త ప్రభువిరుతులకు ఆవాసాలు కల్పించి ఈ ప్రాంతాలను సురక్షితమైన ప్రాంతా[illegible]

[illegible]

అమెరికాలో ఆటంబాంబు ప్రయోగం

53గ్గురు ప్రవీణుల పరీక్ష

లాస్‌వాగాస్ (నెవడా) మార్చి 24: ఒక నారంలో రెండోసారి యిక్కడ నేటి సూర్యోదయం 1-13కు ఒక ఆటంబాంబు ప్రేల్చారు. ఈ బాంబు ప్రేలినప్పుడు ఈ ఎడారి ప్రాంత ఆకాశం కాంతి పుంజములతో నిండిపోయింది గత మంగళవారం నుండటి బాంబు ప్రేల్చినప్పుడు ఆకాశంలో కనబడిన కాంతి కంటె ఈ బాంబు ప్రేల్చినప్పుడు కనబడిన ప్రకాశం ఎక్కువగా వున్నది.

[illegible]

ఇట్టి ప్రయోగాలు యింకా 8 జరుగుతాయి. ఆఖరు ప్రయోగంలో ఇందటి అమెరికన్ ఆటం ఫిరంగికను ప్రేలుస్తారు.

ఫ్రాన్సులో కమ్యూనిస్టు నాయకుల అరెస్టు

పార్టీ కార్యాలయాలపై దాడులు

పారిస్, మార్చి 24: రాజ్య సుస్థితికి భిన్నకారిగా కుట్రను పన్నిన నేరాన్ని బయటకు లాగడానికి గాను ఫ్రెంచి పోలీసులు నేడు [illegible] ఇండ్లమీద, పత్రికా కార్యాలయాలమీద, కమ్యూనిస్టుల అధీనంలో వున్న ట్రేడ్ యూనియన్ కార్యాలయాలమీద దాడిచేసి ఆండ్రీ స్టిల్, లూసియన్ మోనినో, ఆండ్రీ తావెట్, ప్రభృతి నాయకులను డిటెయిన్ చేశారు.

కమ్యూనిష్టుపార్టీ సుజాగ్రత నడిచే ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బెనో ఫ్రాచాన్ కనిపించలేదు. ఆయన బయటకు ఎచ్చటికి పారిపోకుండా దేశంలోని అన్ని సరిహద్దు కేంద్రాలకు, విమానాశ్రయాలకు, రేవు పట్టణాలకు హెచ్చరికలు జారీచేసారు.

గత అక్టోబరునుంచీ కమ్యూనిష్టు పార్టీవారిని ప్రభుత్వం ఒక కన్నుతో చూస్తూ వుంది. అలీయ సైనికులలో అసైర్యాన్ని, అవినీతిని ప్రకోపింపచేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు [illegible]

కొత్తవిశ్వవిద్యాలయాల స్థాపన

పండిట్ నెహ్రూ అభిప్రాయం

ఉజ్జయిన్, మార్చి 24: 'దేశంలో ఇప్పుడున్న విశ్వవిద్యాలయాల ప్రమాణమే క్షీణగతి పట్టివున్న సమయంలో మూడవ దర్జా విశ్వవిద్యాలయాలు కొత్తగా స్థాపించడాన్ని సమర్థించడం గాని, ప్రోత్సహించడం గాని తగదని భారతప్రధాని పండిట్ నెహ్రూ ఉజ్జయిని విక్రమ సమితి కార్యదర్శి హరిసింగ్ హాడాగారికి వ్రాసిన ఒక లేఖలో ఉద్బోధించారు.

శాసనసభలో చట్టం చేసినంత మాత్రాన విశ్వవిద్యాలయం ఏర్పడబోదనీ, అందుకు అంగబలమూ, అర్థబలమూ కూడ అమితంగా ఉండాలనీ ఆయన ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్

[illegible]

బ్రిటిష్ రాణి పితామహి మేరీరాణికాలధర్మం

లండన్, మార్చి 24: బ్రిటిష్ రాణి రెండవ ఎలిజబెత్ పితామహి మేరీ రాణి నేటి రాత్రి ఇక్కడ మరణించింది.

ఆమె వయస్సు 85. పంచమజార్జి సతి, ఆరవజార్జి తల్లి, అత్యంత పరిశోభితమైన సమయమున ఆమె బ్రిటిషు రాణిగా వ్యవహరించింది. [illegible]

చంద్రగిరి మంత్రసాని మానభంగ యత్నం కేసులో సెషన్స్ తీర్పు

సాక్ష్యాధారం లేదని కడపటి ముద్దాయి కోదండరామానాయుడుగారి విడుదల

చిత్తూరు మార్చి 24: చంద్రగిరి మంత్రసానియగు శ్రీమతి సరస్వతమ్మను మానభంగం చేయుటకు ప్రయత్నించారని ఐ. పి. సి. 366,354 సెక్షన్ల క్రింద, చిత్తూరుజిల్లాబోర్డు సభ్యుడగు కోదండరామానాయుడు గారిపై మోపబడిన కేసులో, సాక్ష్యాధారాలు సరిగా లేవని నాయుడు గారిని విడుదల చేస్తూ, చిత్తూరు సెషన్స్ జడ్జి పి. రామకృష్ణయ్యరు గారు యీ నడుమ తీర్పు చెప్పారు.

ఈ కేసులో మిగతా ముద్దాయిలు శ్రీ ఆదికేశవులు నాయుడు, శ్రీ రామచంద్రనాయుడు గారలను - మేజిస్ట్రేటు కొట్టివేసి, నేరం రుజువు కాలేదని, [illegible]

[illegible] ఎస్. ఎస్. రాఘవన్, ఎం. రాజశేఖరన్ అల్లాడి రామకృష్ణన్ గారలు వాదప్రతివాదనలు జరిపారు.

ప్రకటన

నా క్లయింటు అయినంపూడి అన్నపూర్ణమ్మ (కా॥ విజయవాడ) గారి భర్త లేటు సీతారామయ్యగారి బంధువులున్నూ, ఆమె పుట్టింటివారి వైపు బంధువులున్నూ, ఆమెవిరోధులై వితతరులున్ను కొన్ని ప్రానోట్లు వగైరాలు ఫోర్జరీగా సృష్టించి ఆమెకు గుడివాడ తాలూకా గవర్నమెంటు అయినంపూడి గ్రామంలో సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల సుమారు యం. 6-50 ట్లు మాగాని భూమిని పామర్రులోని సెంటుకుంటలు స్థలమున్ను వేలం వేయించి కాజేయవలెనని ప్రబల ప్రయత్నములు చేయుచున్నట్లు నా క్లయింట్లు యిటీవల తెలియవచ్చినది. నా క్లయింటు గాని ఆమె భర్తగారు గాని యెవరికి యెట్టి బాకీలు ఇవ్వవలసినవి యేమీ లేవనిన్ని అట్టి ఫోర్జరీ చర్యలవలన యెట్టి ప్రయోజనము గలుగదనిన్ని అట్టి చర్యలు చేయవలదని యావన్మందికి ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

గుడివాడ 7-3-53 | బి. పూర్ణచంద్రరావు, వకీలు, బి. ఏ., బి. యల్.,

దక్షిణ రైల్వే.

టెండరు నోటీసు

1 ఏప్రెల్ 1953 నుండి 31 మార్చి 1954 వరకు జనరల్ స్టోర్సు, పెరంబూరు, ఇంజనీరింగు వర్కుషాపు, అరక్కోణం, సెంట్రల్ వర్కుషాపు గోల్డన్ రాక్ లయందుండి, కోయబడిన చెక్క, మరియు యితర కలపనుండి కోయబడిన ముక్కలు, ఉపయోగము లేని చిన్న ముక్కలు, పాత కాంటాచెక్కలు, కొత్త వంట చెరకు, డీల్ వుడ్, రంపం పొట్టు, కొనుగోలు చేసి తీసికొని వెళ్లుటకు సీలు వేసిన టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు ఆఫీసు, (పెరంబూరు) అయనావరం పోస్టు, మద్రాసు 23 యందు 9 ఏప్రెల్ 1953 మ॥ 3 గం॥ లలోగా దాఖలు చేసికోవబడి; 10 ఏప్రెల్ 1953 ఉ॥ 11 గం॥లకు పరిశీలించబడును.

టెండర్లు నిర్ణీత ఫారములో వుండవలెను. సదరు ఫారము 1-8 రు. 6/- వంతున కోశంగా గాని, మనియార్డరు ద్వారా గాని చెల్లించి, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు (పెరంబూరు) అయనావరం పోస్టు మద్రాసు 23, యందు పొందవచ్చును. సొమ్ము చెల్లించువారి పూర్తి పేరు, అడ్రసు స్పష్టముగా తెలుపవలెను. ఈ సొమ్ము వాపసు చేయబడదు. మరొక విధముగా పంపిన సొమ్ము (రెమిటెన్సు) అంగీకరించబడదు. టెండరు ఫారములు వి. పి. పి. లో పంపబడవు. ఇతరులకు మార్చబడదు.

టెండరు ఫారములు 8 ఏప్రెల్ 1953 మధ్యాహ్నం 3 గం॥ల వరకు సప్లయి చేయబడవు.

నర్సారావుపేట డి॥ ము॥ కోర్టు

O. S. 138/1949. E. P. 606/1952.

వాది : షేఖు ఖాజా సాహెబు.

ప్రతివాది : షేఖు మహమ్మదు ఖాసిం సాహెబు.

గుంటూరు డి॥ నర్సారావుపేట తాలూకా నర్సారావుపేట గ్రామములో ప్రతివాదికి సంపూర్ణ హక్కు భుక్తములు గల వటువంటిన్ని ప్రతివాది వల్ల అడ్డెకు తీసుకొని వాది స్వాధీనములో యున్నటువంటిన్ని, యిస్తిహారు అయి వటువంటిన్ని, వేలము కావలసిన స్థిరాస్తి వివరము :-

నర్సారావుపేట మునిసిపల్ పాత వార్డు నెం 2 రు; కొత్తవార్డు నెం.12 రు పాత డోరు నెం. 2/565 రు; కొత్త డోరు నెం. 12/306 రు; పాత సర్వే నెం. 325/A రు; కొత్త సర్వే T. S. నెం. 664 రు, విస్తీర్ణం నెం. 980 రు, చదరపు అడుగులు R.S. నెం 5813 రు గల యిల్లు స్థలములకు హద్దులు :-

తూర్పు: షయ్యదు యిమాం సాహెబు యింటిగోడ అ. 28½ లు, దక్షిణం: గల్లీ మార్గం అ 39 లు. పడమర: రోడ్డు అ 28½ లు, ఉత్తరం: షయ్యదు యిమాం సాహెబు యింటి గోడ అ 39 లు యీ హద్దులు మధ్య వున్న వుస్థలమున్ను యిందులో కట్టియున్న కిటికీలు, దర్వాజాలున్ను దీనియావత్తు వీకస్థ కల్పసామానులున్ను, తలుపులు, ద్వారబంధములు సహా సర్కారు పాటు రు. 3,500/-లు.

వేలము వాయిదా 6—4—1953.

పి. జగన్నాథరావు పంతులు, అడ్వకేటు, వాది తరఫు వకీలు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, Madras.

నెహ్రూతో గోష్ఠికి కిచ్లూ సంకల్పం

స్టాలిన్‌తో తన సమావేశాన్ని వివరించే సూచన

లాహోర్, మార్చి 23: మాస్కో నుంచి ఢిల్లీకి తిరిగివెళ్తున్న స్టాలిన్ బహుమాన గ్రహీత డా॥ సయీపుద్దీన్ కిచ్లూ ఈవేళ రావల్పిండిలో పత్రికా విలేఖరులలో ప్రసంగిస్తూ, రష్యా సైనికాలు నిర్మాణాత్మక కార్యక్రమాలలో నిమగ్నమై వున్నాయనీ, అవి యుద్ధాన్ని ఎంతమాత్రం కాంక్షించడం లేదని తన మనసులో తనకు గట్టి నమ్మకం వున్నదనీ అన్నారు. తాను త్వరలో పండిట్ నెహ్రూను కలుసుకొని, మార్షల్ స్టాలిన్ మరణించడానికి 2 వారాలు పూర్వం అయనతో తాను జరిపిన సంప్రదింపుల పైనా న్ని నెహ్రూకు నివేదించ గోరుచున్నానని తెలియజేశారు.

ఇండియా పాకిస్తానుల మధ్య ఏర్పడిన సమస్యలను మత దృష్టితో కాక సౌభ్రాత్ర దృష్టితో పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇండియాలో మహమ్మదీయులు నిరంతర ప్రాణభీతితో జీవిస్తున్నారనే మాట అయథార్థం అనీ, ఇండియాలో మత సంస్థలకు భవిష్యత్తు లేదని రూఢి అయిపోయిందనీ కిచ్లూగారు అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియమావళిమార్పులు

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల సూచనల పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 23: కాంగ్రెస్ పార్టీ నియమావళిలో చేయవలసిన మార్పులను గూర్చి ఆయా కాంగ్రెసు కమిటీలు చేసిన సూచనలను కార్యవర్గ సభ్యులు ఈవేళ ఇష్టాగోష్ఠి సమావేశంలో చర్చించారు.

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులు సమర్థసభ్యులు (ఆక్టివ్ సభ్యులు), వీరిని చేర్చుకోవడానికి అనుసరించవలసిన పద్ధతి ఏమిటి? కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికలు పరోక్షపద్ధతిగా జరపాలా? ప్రత్యక్షపద్ధతిగా జరపాలా? అనే అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.

ఈ చర్చల సారాంశాన్ని దృష్టిలో పెట్టుకొని కార్యవర్గం నియమించిన సబ్ కమిటీ తుదిసిఫార్సులు తయారు చేస్తుంది.

కార్యవర్గసభ్యులు ఆయా విషయాలను గురించి మళ్ళీ రేపు చర్చసాగిస్తారు. తుదిసిఫార్సులు తయారుచేసే నిమిత్తం నిబంధనావళి సబ్ కమిటీ మార్చి 26వ తేదీనుంచి సంప్రదింపులు ప్రారంభిస్తుంది. ఆగ్రాలో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశంలో యీ సవరణలు సభ్యులఆమోదార్థం ప్రతిపాదించబడతాయి. నేటి కార్యవర్గ సమావేశం నెహ్రూ అధ్యక్షత క్రింద ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో జరిగింది.

కార్వార్ జిల్లాలో ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థుల సంఖ్య

కార్వార్, మార్చి 23: ఈసంవత్సరం కార్వార్ జిల్లాలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు కూర్చున్న వారిలో నూటికి 25 మంది ప్రాథమిక పాఠశాలలో పాధ్యాయులని లెక్క తేలింది. ఈ పరీక్ష పాసు అయిన ఉపాధ్యాయులకు జీతం 10 రు పెరుగ్క వ యిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. 1200 మంది విద్యార్థులు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు కూర్చోవడం కార్వార్ జిల్లాలో అపూర్వమైన విషయం. ఒక తల్లి కూతురు ప్రాథమిక పాఠశాలా పాధ్యాయులైన ఇద్దరు భార్యాభర్తలు ఈ పరీక్షకు కూర్చున్నారు.

డమ్‌డమ్ కేసు విచారణ

కలకత్తా, మార్చి 23: డమ్‌డమ్ బసీర్హాట్ దాడికేసును గూర్చి న్యాయమూర్తి ఆర్. కె. దత్త ఈవేళ పునర్విచారణ ప్రారంభించారు. ఈ కేసులో రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పన్నాలాల్ దాస్ గుప్తతో సహా మొత్తం ముద్దాయిల సంఖ్య 28 ఇందులో ఒక ముద్దాయి పరారీలో వున్నాడు. ఇద్దరుముద్దాయిలు అప్పాంలో కారాగారశిక్షలు అనుభవిస్తున్నారు. ఒక ముద్దాయి తూ. పాకిస్తాన్‌లో వున్నాడు. సుశీల్ బోస్ అనే ముద్దాయి అప్రూవర్ గా తిరిగినాడు. మిగతా 23 మంది ముద్దాయిలు ఈవేళ కోర్టులో హాజరు పరచబడ్డారు.

పశ్చిమ బెంగాలు విద్యార్థుల ఆరోగ్యం

కలకత్తా, మార్చి 22: పశ్చిమబెంగాలులో స్కూలు విద్యార్థులలో నూటికి 28 మంది వ్యాధిగ్రస్తులనీ, నూటికి 19 మందికి సరియైన ఆహారం లభించడం లేదనీ, ముఖ్యమంత్రి బి. సి. రాయ్ ఈవేళ ప్రకటించారు. స్కూళ్లలో విద్యార్థులకు పుష్టికరమైన టిఫిన్ సప్లయి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ఆయన తెలియజేశారు.

భగత్ సింగ్ స్మారక దినం

విప్లవవీరునికి జోహార్లు

అంబాలా, మార్చి 23: నిన్న పంజాబులో వివిధ ప్రాంతాలలో జరిగిన మహాసభలలో స్వాతంత్ర్యోద్యమములో ఆహుతి అయిన భగత్ సింగ్‌కు జోహారులు అర్పించారు. ఆ వీరుని 22 వ సాంవత్సరిక సమయమున ఈ సభలు జరిగాయి.

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ భీమసేన సాచారు అంబాలాలో మాట్లాడుతూ భగత్ సింగ్ విప్లవవాదుంలో వరిష్ఠుడని అన్నారు.

జానీగురు ముశీమసాహరు భగత్ సింగ్ జన్మస్థానమైన జలంధర్ సమీప గ్రామములో ఉపన్యసిస్తూ, భగత్ సింగ్ త్యాగబుద్ధిని ప్రజలు అనుకరించేయెడల దేశము అభివృద్ధి అవుతుందని అన్నారు.

పార్లమెంటు సభ్యులయిన మహమ్మద్ షాఫీ, మహమ్మద్ మసూదీగారలుగూడా భగత్ సింగ్ గుణగణములను ప్రశంసించారు.

స్టర్లింగ్ మారకం సౌలభ్యాలు

యూరప్ దేశాలకు బ్రిటిషు ఆర్థికమంత్రి వివరణ

పారిస్, మార్చి 23: బ్రిటను అవలంబిస్తున్న విధానాలవల్ల పశ్చిమ యూరోపా దేశాలలో కలుగుతున్న భయాల నివారణకు వీలుగా బ్రిటిషు ఆర్థికమంత్రి ఆర్. ఎ. బట్లర్ ఈవేళ యూరోపా ఆర్థిక సహకారసంఘ సమావేశంలో ఒక ప్రకటన చేశారు. మొత్తం 18 కమ్యూనిస్టేతర దేశాలకు చెందిన ఆర్థిక, విదేశాంగశాఖల మంత్రులు పాల్గొన్న యీ సమావేశానికి బ్రిటన్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో మిస్టర్ బట్లర్ ఇంకా యిలా అన్నారు.

"స్టర్లింగ్ మారకంకోసం బ్రిటను చేసే ప్రయత్నాలలో యూరోపా దేశాల సంగతిని బ్రిటను విస్మరించదని వాగ్దానం చేస్తున్నాను. తదను గుణంగానే దిగుమతులు ఎక్కువ చేయ్యాలని బ్రిటను నిర్ణయించింది. తత్ఫలితంగా స్టర్లింగు అవసరాలుగల దేశాలు బ్రిటనుకు వస్తువులు విక్రయించి వాటిని సముపార్జించవచ్చు. బ్రిటిషు వస్తువులు కూడా ఆ దేశాలలోని ప్రజలు కొనవచ్చు."

జాతీయ చైనా సైనికులకు ఆయుధాలు

అమెరికా సప్లయిచేయడంలేదని వివరణ

వాషింగ్టన్, మార్చి 23: ఉత్తర బర్మాలోని జాతీయచైనా సైన్యాలకు అమెరికా మందుగుండు సామానులు సైన్యాలకు సప్లయి చేయడం లేదని అమెరికా సైనికాధికారులు ఈవేళ వివరించారు. ఉత్తరబర్మాలోని గ్రామాలలో ప్రస్తుతం జరుగుతున్న సంఘర్షణలలో జాతీయచైనా సైనికులు అమెరికా ఆయుధాలు వినియోగిస్తున్నారనీ, విమానాలలో అమెరికానుంచి ఆయుధాలు చేరవేయబడినవనీ ఒక బర్మా ఉద్యోగి ఆరోపించిన విషయాన్ని ఖండిస్తూ ఒక అమెరికన్ సైనికోద్యోగి పై విధంగా వివరించారు. ప్రస్తుతం అమెరికా జాతీయ చైనా సైనికులకు ఎటువంటి సైనికసహాయం చేయడం లేదనీ, జపానుతో చైనీయులు జరిపిన పోరాటం సందర్భంలో అమెరికా జాతీయచైనాకు సప్లయి చేసిన ఆయుధాలలో అనేక ఆయుధాలు యింకా వారి వద్దనున్నవనీ ఆయన స్పష్టీకరించారు.

ఉత్తర అట్లాంటిక్ సైన్య సన్నాహాలు

ఈ ఏడాది 126 కొత్త విమానాశ్రయాల నిర్మాణం

పారిస్, మార్చి 22: 1953 లో ఉత్తర అట్లాంటిక్ రాజ్యమండల సైన్యం వ్యవహారం సంఖ్యను పెంచడం మీదగాక, సమాయత్తం చేయడంమీద తరిఫీదు ఇవ్వడంమీద కేంద్రీకృతమై వుంటుందని అభిజ్ఞులైనవారు అంటూ వుండటంవల్ల తెలుస్తున్నది.

ఇప్పుడు ఈ సైన్యం తాలూకుగా 20 వేలమందికి శిక్షణ ఇవ్వబడింది. సర్వవిధాలా సమాయత్తమై ఈ సైన్యం వుంది. ఇదిగాక ఈ సంవత్సరాంతానికి 126 విమానాశ్రయాలను నిర్మించడం గూడా పూర్తి అవుతుందని అనుకుంటున్నారు.

పోస్టుమాస్టర్ కళ్ళలో కారం

ప్రాగా, మార్చి 23: ఈవేళ ఇక్కడి పాలిస్వర్కీపార్కు పోస్టు ఆఫీసుకు స్టాంపులు కొనడానికని వచ్చిన ఒక వ్యక్తి పోస్టుమాస్టర్ కళ్ళలో కారంచల్లి 40 రూ సెబ్బు 91 రూ స్టాంపులు ఎత్తుకుపోయాడు.

ఈ సంఘటన జరిగిన సమయంలో పోస్టుఆఫీసులో పోస్టుమాస్టరు తప్ప మరొకరు లేరు.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

పబ్లిక్ వర్క్సుమంత్రి వద్దకు రాయబారం

ఆత్మకూరు తాలూకాలో మైనరు ఇరిగేషను పనులు

మదరాసు, మార్చి 21: నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకాలో కొంతకాలంగా యిన్‌వెస్టిగేషన్ పూర్తయి, కొంత పనికూడా జరిగి నిలిచిపోయిన ఇరిగేషన్ పనులను ఇప్పుడు ఆపి వేయడం ప్రజలకే గాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం కలుగుతుందని, అట్టిపనులు ఈ సంవత్సరం బడ్జెటులోనే ప్రత్యేకించి పని పూర్తిచేయించాలని, ఆత్మకూరు తాలూకా రైతు ప్రతినిధులు-శాసనసభ్యులు శ్రీ జి. సి. కొండయ్యగారు 19-వ తారీకున ఇరిగేషన్ మంత్రిగారైన శ్రీ రంగారెడ్డిగారిని, చీఫ్ ఇంజనీయరును కలుసుకొని విన్నవించారు. చేజర్ల కాలువ, ఆత్మకూరు సప్లయి చానలును విశాలం చేయడంలాంటి పనులు వెంటనే పూర్తిచేయించాలని తెలియచేశారు. ఫైనల్ యెస్టిమేట్లు పూర్తికాగానే ఆ పనుల విషయమై ప్రభుత్వం పూనుకుంటుందని మంత్రిగారు, ఇంజనీయరు తెలియచేశారు.

పర్లాకిమిడి ఎస్టేటు స్వాధీనం

మదరాసు, మార్చి 24: రివిన్యూ మంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ ప్రశ్నకు సమాధానమిస్తూ హైకోర్టువారి స్టేఆర్డరు రద్దు అయిన తరువాత పాతపట్నం తాలూకా పర్లాకిమిడి ఎస్టేటును ప్రభుత్వం వశం చేసుకుంటుందని తెలియ జేశారు.

శ్రీ లక్ష్మణదాసు: జమీందారు తరపున ప్రభుత్వం శిస్తులు వసూలు చేయుచున్నదిగదా?

శ్రీ గౌతులచ్చన్న: జమీందారు బలాత్కారంగ శిస్తు వసూలు చేయకుండా ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది?

మ: నోటీసు.

శ్రీ రామమూర్తి: మరమ్మతులు చేయుటకు కూడ స్టే-ఆర్డరు వుందా?

మ: స్టేఆర్డరు విడుదలయ్యేవరకు ప్రభుత్వం ఏమీ చేయుటానికి వీలుపడదు.

కదిరికి భూమి తనఖాబ్యాంకు

సహకారమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు అసెంబ్లీలో కదిరిలో భూమి తనఖాబ్యాంకు ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వంవారి ఆలోచనలో వుందని శ్రీ కె. వి. వేమారెడ్డిగారికి తెలియజేశారు. సాధ్యమయినంత త్వరలో ఏర్పాటు చేసేటట్లు చూస్తామని కూడ మంత్రిగారు అనుబంధ ప్రశ్నకు సమాధానముగ చెప్పారు.

గోరంట్లలో పశువైద్యశాల

హిందూపురం తాలూకా గోరంట్లలో పశువైద్యశాలను ఏర్పాటు చేయుట గురించి ప్రభుత్వంవారు యోచిస్తున్నారని వ్యవసాయమంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ బి. శివశంకరరెడ్డికి తెలియజేశారు.

కాందిశీక ఆస్తి హక్కుల విభజన బిల్లు

మదరాసు, మార్చి 24: సెకు బడ్జెటు డిమాండ్లపై వోటింగ్ ముగిసినతరువాత అసెంబ్లీ ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు ప్రతిపాదించిన కాందిశీక ఆస్తిహక్కుల విభజనబిల్లును ఆమోదించారు.

కొన్నిలీగలు చిక్కులను తొలగించుటకు ఈ బిలుతీసుకొని రాబడిందనీ పాత బిల్లుకు దీనికి ఏమీ మార్పులేదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఖండవల్లి కృష్ణారావు, స్వర్ణ వేమయ్యగార్లు ప్రతిపాదించిన సవరణలను ఉపసంహరించుకొనగ సభవారు బిల్లును శాసనం చేశారు.

అంతటితో స్పీకరు సభను మర్నాటి ఉదయానికి వాయిదా వేశారు.

ఏ. ఐ. యస్. ఖాదీ కేంద్రాలు

ఏ. ఐ. యస్. ఏ ట్రస్టీలు బీహారులో నిర్ణయించిన విధానమునుసరించి తమిళనాడు కేరళ విభాగంవారు మదరాసులో 22, 23 తేదీలందు సమావేశమై తమ కేంద్రాలను స్వయం పోషకమగు గ్రామోదయ ఖాదీ కేంద్రాలుగా మార్చుటకు నిశ్చయించారు. పైమార్పు ఫలితంగా అన్ని ఖాదీ భండారులలో నూలు కోటా పద్ధతి రద్దు అయింది.

ఎన్నికల దరఖాస్తు తోసివేస్తూ తీర్పు

హైదరాబాదు, మార్చి 24: ఆ లేరు నియోజకవర్గం నుంచి శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారు గెలుపొందిన ఎన్నిక సక్రమమైందికాదని హైదరాబాదు ఎన్నికల న్యాయస్థానం ఈవేళ తీర్పు చెప్పింది. నామినేషనులు దాఖలు చేయవలసిన తేదీనాటికి శ్రీమతి కమలాదేవిగారి పేరు వోటర్ల జాబితాలో లేదు. కనుక ఆమె ఎన్నిక సక్రమమైందికాదని కె. రామచంద్రారెడ్డిగారు పెట్టుకున్న దరఖాస్తును న్యాయస్థానం కొట్టివేసింది.

సంస్థానంలో మార్చి 31 బ్యాంకులకు సెలవు

హైదరాబాదు మార్చి 31: ఇంతవరకు అమలులోనున్న ఉస్మానియా కరెన్సీకి బదులు ఇండియా ప్రభుత్వ కరెన్సీలో లెక్కలను తయారు చేసే నిమిత్తం ఈ నెల 31 తేదీ సంస్థానంలో బ్యాంకులకు సెలవు ఇవ్వబడుతుంది.

పంచాయతీ ఎన్నికల ఫలితాల వివరాలు

కోవెలకుంట్ల తాలూకా

మాయలూరు

కోవెలకుంట్ల, మార్చి 24:— శ్రీ నాగిరెడ్డిగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు చిన్న నాగిరెడ్డి, చిన్న పుల్లారెడ్డి, బాలసుబ్బయ్య, చిన్న రామిరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, రామిరెడ్డిగారలు సభ్యులుగను యెన్నుకొనబడిరి.

నొసం

శ్రీ పి. శేషాచలమయ్య అధ్యక్షులుగను, శ్రీయుతులు తరగోపుల లక్ష్మిరెడ్డి, కానంపల్లి సంజన్న, వెంకటసుబ్బారెడ్డి, పన్నుతిమ్మానాగిశెట్టి, వల్లగారి శేషిరెడ్డి, యెగిరెడ్డివీరారెడ్డి, తిరిమెల బాలన్నగారలు సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

ఉయ్యాలవాడ

శ్రీ బుడ్డా సీతారామిరెడ్డిగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు బి. సదాశివరెడ్డి, కాకా అంకిరెడ్డి, పల్లె నాగిరెడ్డి, వెంకట్రరెడ్డి, ముస్తుం సాహెబ్ వెంకసుబ్బన్నగారలు సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

గుమ్మలూరు

[నర్సాపురం తాలూకా]

అధ్యక్షులు శ్రీ వడ్లమాటి జ్ఞానరాజు మెంబర్లు-శ్రీ రుద్రరాజు సూర్యనారాయణ రాజు, శ్రీ కనుమూరి రామరాజు శ్రీ రుద్రరాజు నారాయణరాజు, కడలి తాతియ్య, కుడుపూడి రామస్వామి, వరదనపు చినసూరయ్య, బీరా యాకూబ్ పోటీలేకుండగా యేకగ్రీవముగా ఎన్నిక అయినారు.

ముటుకూరు

[పల్నాడు తాలూకా]

అధ్యక్షులుగా శ్రీ గోపవరపు వీరయ్య కుమారుడు సైదయ్యగారున్నూ; సభ్యులుగా శ్రీ ఏదూరి పిచ్చయ్య, మల్లాడి అంకయ్య, కొండపాటి అచ్చయ్య, ద్రోణుల రామస్వామి, బండి పిచ్చయ్య, దేవరకొండ వీరయ్య, తోటేటి లక్ష్మయ్యగార్లను పోటీ లేకుండా ఏకగ్రీవముగా ఎన్నుకోవడమైనది.

ఆత్మకూరు (గుంటూరు తా॥)

మంగళగిరి, మార్చి 22: అధ్య-శ్రీ బొమ్ము నాగిరెడ్డి, సభ్యులు: బొమ్ము వెంకటరెడ్డి, వాసా సుబ్బారావు, మాసెం వెంకయ్య, జాలాది సామ్యూల్, చింతలచెరువు వెంకటేశు, పల్లపు లక్ష్మయ్యగార్లు.

గుమ్మసముద్రం(మదనపల్లి తా॥)

అధ్య: టి. లక్ష్మన్న సభ్యులు: వి. శిద్దప్ప, వై. గోవిందు, బి. జయరామప్ప, కె. సుబ్బన్న, ఎం. వెంకటరెడ్డి, పి. కృష్ణప్పగార్లు.

ముష్టూరు

అధ్య: సి. సుబ్బారావు, సభ్యులు: ఎస్. గురప్ప, పి. ఉమ్మరఖాన్, కె. కృష్ణారెడ్డి, టి. వెంకట్రామయ్య, కె. ఎర్రప్ప, యం. చెన్నయ్యగార్లు.

పెనుమదం(నర్సాపురం తా॥)

అధ్య: శ్రీ కర్రి సుబ్బారావుగారు.

జగన్నాథపురం

అధ్య: సాల్లు కోయిన నాగరాజు, సభ్యులు: జాత్తిగ వెంకటస్వామి, గుడాలబుల్లి వెంకటేశు, గుడాల సూరన్న, ఖండవల్లి జేవియలు, ముత్యాలు, నరుసుల వెంకట్రామయ్యగార్లు.

వినుకొండ మేజరు పంచాయతీ

అధ్య: శ్రీ పులుపుల శివయ్యగారు, సభ్యులు: మాదిశెట్టి నాగయ్య, అనుముల వెంకటేశ్వర్లు, ఇంకొల్లు మహబు, మాఖం పుల్లయ్య, కొతింవర్ల హనుమయ్య, ముప్పాళ్లి మహమ్మదు ఖాశిం, పాత్తూరి పెదసుబ్బారావు, కుర్చేడు మహబు, పట్టా అజీసాహెబ్, ఫీన్ మౌలాలి, శెవూరి కోటయ్య, గోనుగుంట్ల వెంకటయ్యగార్లు.

కవ్వలగుంట్ల మార్కాపురం తా॥

అధ్య: కొలుకుల సుందరరామయ్య, సభ్యులు: మాగులూరి బాలయ్య, నాగకోటయ్య, కవగా చిననాగయ్య, వీరదాసు యూసఫ్ గార్లు.

జొహరాపురం(ఆలూరు తా॥)

అధ్య డి. హనుమంతరెడ్డి, సభ్యులు: కె. వీరన్న, నాగప్ప, రాఘవేంద్రాచారి, పాపన్న, వెంకట్రామప్ప, అశ్వన్న, వెంకటప్పగార్లు.

నగరథణ

అధ్య: తిమ్మారెడ్డి, సభ్యులు, పెదపోమిరెడ్డి, లోకిరెడ్డి, తిమ్మారెడ్డి, భీమప్ప, కమ్మనగప్ప, ఎ.వీరన్నగార్లు.

ఎర్రగొండపాలెం

(కర్నూలు జిల్లా)

అధ్య-ఒంగోలు మూర్తిరెడ్డి సభ్యులు: కొలగాని చినకోటిలింగం, కుంకర షైదా సాహెబ్, షేక్ శిలార్ సాహెబ్, సెంసబలిమి చిన బుసియ్య, కోటయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లుగారు.

మంపసవల్లె (తావేపల్లి గూడెం తా॥)

ఉపాధ్యక్షులు-శ్రీ ఉసులుమర్తి గురవయ్యగారు.

యలమంచిలి పంచాయతీబోర్డు పునరుద్ధరణ

యలమంచిలి, మార్చి 23: లోగడ ప్రభుత్వ వుత్తర్వు ననుసరించి రద్దు చేయబడిన గ్రామపంచాయతీబోర్డును, తిరిగి బోర్డు పరిపాలనావిధానం చక్కపరచుకొన కలిసివరిగా కొనుమా ప్రభుత్వంవారు 11 వ తేదీన వుత్తర్వును పంపినారు.

కొత్తపల్లి

(అమలాపురం తాలూకా)

అధ్యక్షులు- శ్రీ సే సాధి పత్యం హయగ్రీవాచార్యులుగారు.

పూసలపాడు

(కంభం తాలూకా)

అధ్యక్షులు తమ్మినేని వెంకటరెడ్డిగారు. మెంబర్లు: మానెన్ల వెంకటరెడ్డి బొల్లా చిన్నబాలిరెడ్డి, అవుల రామకోటిరెడ్డి, ఇనెమరంటి పుల్లారెడ్డి, శ్రీరాం సాం బోన్, పల్నాటి పెదవెంకటరెడ్డి, కర్నాటి పెద్ద వెంకటరెడ్డి.

కాకర్ల

అధ్యక్షులు: శ్రీ కమతం పేరారెడ్డిగారు- సభ్యులు: అరవీటి కొండయ్య, వంటిపాటి పెదరంగయ్య, ముక్కమల్ల చిన్నరామిరెడ్డి, దండగ రామిరెడ్డి, కసముల కాయిరెడ్డి, కలవాల పుల్లయ్య, కోటపాటి కొండయ్యగార్లు.

కందులాపురం

అధ్యక్షులు- మరికపల్లి మూర్తిరెడ్డి, సభ్యులు- గుడిసె శేషారెడ్డి, పలుమూరి చెల్లిమెన్, కడప పుల్లారెడ్డి, అన్నా సుబ్బరంగయ్య, చందం పెదలింగయ్య గోళ్లి సుబ్బారావుగారు.

దోర్నాల

(మార్కాపురం తాలూకా)

అధ్యక్షులు- శ్రీ సబ్బా వెంకటసుబ్బయ్యగారు, సభ్యులు- షేక్ అబ్దుల్ కరీం సాహెబ్, గంటా రామిరెడ్డి, బత్తినేని రాజయ్య, అల్లు చిన్న శేషయ్య, గోళ్ల వప్రగిరయ్య, గుండ్ల బాలరంగయ్య, నెల్లూరు రాజయ్యగార్లు.

అమానిగుడిపాడు

అధ్యక్షులు- శ్రీ చిట్టేల అంకిరెడ్డిగారు, సభ్యులు- పుచ్చకాయల శేషయ్య, నన్నూరు కొండయ్య, వేగినాటి అచ్చయ్య, శ్రీకృష్ణ కోటయ్య, వైదిన రామలింగయ్య, దమ్ము గాలెయ్య, మారెళ్ల అచ్చయ్య.

మార్కాపురంతాలూకాల నుండి ప్రజల వలస

జిరకపల్లి, మార్చి 20: కర్నూలు జిల్లా మార్కాపురం తాలూకా, పాని కొల, చింతోన్ను, తంబళ్లపల్లి, జట్టువారిపల్లె, రేగుమానిపల్లె, రామచంద్రకోట, మొదలగు గ్రామాలనుండి, తిండిలేక సుమారు రెండు వేలమంది స్త్రీలు, పిల్లలు పనికోసం గ్రామాల వెంట బయలుదేరారు. ఈ ప్రాంతానికి సుమారు 600 మందివచ్చారు. మరికొందరు జట్లు జట్లుగా చీలి, తెనాలి, రేపల్లె ప్రాంతాలకు వెళ్లారు.

నర్సారావుపేటలో నీటి ఎద్దడి

గవర్నరువద్దకు రాయబారం

నర్సారావుపేట, మార్చి 20: మున్సిపల్ పాలక సంఘ సభ్యులు మొన్న టి రోజున గుంటూరులో గవర్నరు శ్రీ ప్రకాశ గారిని దర్శించి ఈ పట్టణంలో నీటికరవు నివారించుటకుగాను రెండువేల రూపాయలు గ్రాంటుగా ఇప్పింపవలయుననియూ, నలుబదివేల రూపాయిలు అప్పుగా యిప్పింపవలయుననియు కోరారు. వేసవికాలము ప్రవేశించినదనియూ, బావులలో నీళ్లు ఎండిపోవుచున్నవనియూ, యెంత త్వరలో స్కీము అమలు జరుపున ప్రజలకు అంత మేలు చేకూరగలదనియుగూడా వారు గవర్నరు గారికి తెలిపారు. గవర్నరు గారు పై సంఘమువారు విన్నవించిన విషయములను సాకల్యముగా విని తమ శక్తికొలది యింతు విషయమై సహాయమ చేయదమని చెప్పారు.

ఉద్యోగ వార్తలు

మదరాసు మార్చి 24: ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రైనార్ ఐ. సి ఎస్, ఏప్రిల్ 1 తేది నుండి 4 నెలలు సెలవు మంజూరు చేశారు.